# తెలంగాణ ముచ్చట్లు

TELANGANA MUCHATLU

TELTEL/2023/88710

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

తెలుగు దిన పత్రిక

వరంగల్ | గురువారం-24- జూలై - 2025 | సంపుటి : 3 | సంచిక : 58 | పేజీలు - 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in




తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లిపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# రాత్రిపూట నోరు ఎండిపోతుందా?



చాలా సార్లు, నిద్రలో నోటిలో పొడిబారడం, జిగటగా అనిపించడం జరుగుతుంది.. ఇది కేవలం డీహైడ్రేషన్ వల్ల మాత్రమే కాదు. ఈ నిరంతర సమస్య అనేక తీవ్రమైన వ్యాధులను కూడా సూచిస్తుంది. రాత్రిపూట నోరు ఎండిపోవడాన్ని వైద్య భాషలో జిరోస్టోమియా అంటారు.. లాలాజల ఉత్పత్తి తగ్గి నోటిలో జిగురు ఏర్పడినప్పుడు ఇది జరుగుతుంది. నిద్రలో, మన శరీరం సాధారణం కంటే తక్కువ లాలాజలాన్ని ఉత్పత్తి చేస్తుంది.. కానీ ఈ సమస్య కొనసాగితే, అది సమస్యను మరింత పెంచుతుంది. దీనికి శరీరంలో సరిగా నీరు లేకపోవడం, నోరు తెరిచి నిద్రపోవడం, కాఫీ లేదా ఆల్కహాల్ అధికంగా తీసుకోవడం.. కొన్ని మందుల దుష్ప్రభావాలు, హార్మోన్ల మార్పులు వంటి అనేక కారణాలు ఉండవచ్చు. ఎక్కువసేపు నోరు ఎండిపోవడం వల్ల దంతక్షయం, నోటి పూతలు, దుర్వాసన వంటి సమస్యలు వస్తాయి. అందువల్ల, దాని వెనుక ఉన్న కారణాన్ని అర్థం చేసుకోవడం.. సకాలంలో చికిత్స పొందడం చాలా ముఖ్యం. రాత్రిపూట తరచుగా నోరు ఎండిపోవడంతో పాటు ఇతర లక్షణాలు కూడా కనిపించవచ్చు. ఇందులో నాలుకపై మంట లేదా గరుకుగా అనిపించడం, మాట్లాడటం.. మింగడంలో ఇబ్బంది, పెదవులు పగిలిపోవడం, నోటి నుంచి దుర్వాసన వంటివి ఉంటాయి. కొన్నిసార్లు రుచిని అనుభవించే సామర్థ్యం కూడా తగ్గిపోతుంది. లాలాజలం బ్యాక్టీరియాను తొలగించడానికి పనిచేస్తుంది కాబట్టి, నోరు నిరంతరం పొడిబారడం దంతాలు, చిగుళ్లలో ఇన్ఫెక్షన్ ప్రమాదాన్ని పెంచుతుంది. గొంతు నొప్పి, అధిక దాహం, నిద్రలో తరచుగా మేల్కొనడం కూడా దాని ఇతర లక్షణాలు.. ఈ లక్షణాలు ఎక్కువ కాలం కొనసాగితే, అది తీవ్రమైన సమస్యకు సంకేతం కావచ్చు. రాత్రిపూట నోరు పొడిబారడం ఏ వ్యాధులను సూచిస్తుంది? రాత్రిపూట నోరు ఎండిపోవడం అనేక వ్యాధులకు సంకేతం కావచ్చు.. డయాబెటిస్ దీనికి ఒక సాధారణ కారణం.. దీనిలో రక్తంలో చక్కెర స్థాయి పెరగడం వల్ల శరీరంలో నీటి లోపం ఏర్పడుతుంది. థైరాయిడ్ సమస్యలలో లాలాజలం ఉత్పత్తి కూడా తగ్గుతుంది. స్లీప్ అప్నియాతో బాధపడేవారు తరచుగా నోరు తెరిచి నిద్రపోతారు.. ఇది ఈ సమస్యను మరింత పెంచుతుంది. స్జోగ్రెన్స్ సిండ్రోమ్ వంటి ఆటో ఇమ్యూన్ వ్యాధులలో, లాలాజల గ్రంథులు ప్రభావితమవుతాయి. ఇది నోరు పొడిబారడానికి కారణమవుతుంది. వీటితో పాటు, డీహైడ్రేషన్, శ్వాసకోశ అలెర్జీలు లేదా ఇన్ఫెక్షన్లు, యాంటిహిస్టామైన్లు, యాంటిడిప్రెసెంట్స్, రక్తపోటు మందులు వంటి కొన్ని దీర్ఘకాలిక మందులు కూడా ఈ సమస్యకు కారణమవుతాయి.



# రోజుకొక్కటి తిన్నా రోగాలన్నీ పరార్!

ఆరోగ్యానికి మేలు చేసే మొక్కల్లో వాము ఆకు మొక్క ఒకటి. వాము ఆకుల్లో ఎన్నో ఔషధ గుణాలు ఉంటాయి. దీనిని సాంబార్ సోప్పు, సాంబార్ బల్లి, సాంబ్రాణి ఏలే, కర్పూరవల్లి వంటి వివిధ పేర్లతో పిలుస్తారు. దీని ఆకులు లెక్కలేనన్ని ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంటాయి. ప్రకృతిలో ఆరోగ్యానికి మేలు చేసే అనేక ఔషధ మొక్కలు, మూలికలు ఉన్నాయి. అయితే మనం వాటిపై అంతగా శ్రద్ధ చూపకుండా నిర్లక్ష్యం చేస్తుంటాం. ఇటువంటి ఆరోగ్యానికి మేలు చేసే మొక్కల్లో వాము ఆకు మొక్క ఒకటి. వాము ఆకుల్లో ఎన్నో ఔషధ గుణాలు ఉంటాయి. దీనిని సాంబార్ సోప్పు, సాంబార్ బల్లి, సాంబ్రాణి ఏలే, కర్పూరవల్లి వంటి వివిధ పేర్లతో పిలుస్తారు. దీని ఆకులు లెక్కలేనన్ని ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంటాయి. ఇందులో విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు, ప్రోటీన్లు, శరీరానికి చాలా ప్రయోజనకరమైన పలు రకాల ఖనిజాలు కూడా ఉన్నాయి. ఈ ఆకులు జలుబు, దగ్గు వంటి కాలానుగుణ సమస్యల నుంచి ఉపశమనం కలిగించడంలో సహాయపడతాయి. అందుకే చాలా మంది దీన్ని ఇంటి పెరట్లో పెంచుకుంటూ ఉంటారు. ఈ ఆకులను ఆయుర్వేద మందులలోనూ ఉపయోగిస్తారు. వాకు ఆకు బరువు తగ్గడానికి సహాయపడుతుంది. దీని వినియోగం కొవ్వును కరిగించడంలో సహాయపడుతుంది. వాము ఆకులను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కళ్ళ ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఈ ఆకు తినడం వల్ల రోగనిరోధక శక్తి పెరగడమే కాకుండా కీళ్ల నొప్పులు, వాపులు తగ్గుతాయి. రోజూ రెండు పెద్ద ఆకులను నమిలి తినడం వల్ల శరీర జీవక్రియ రేటు పెరుగుతుంది. వాము ఆకులను తేనె, వెనిగర్ తో కలిపి క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల శరీరం నుంచి విషాన్ని బయటకు పంపడానికి సహాయపడుతుంది. ఈ ఆకులను తినడం వల్ల కిడ్నీలో రాళ్ల సమస్యలు కూడా తగ్గుతాయని చెబుతారు. వీటిలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌ను సమతుల్యం చేస్తాయి. ఐరన్ లోపం ఉన్నవారు వాము ఆకులను తినవచ్చు. ఇది రక్తహీనతను నయం చేయడంలో సహాయపడుతుంది.వాము ఆకులు స్త్రీల ఋుతు సమస్యలను తగ్గించడంలో సహాయపడతాయి. కానీ అధికంగా తినకూడదు.వాము ఆకులు యాంటీ బాక్టీరియల్ లక్షణాలను కలిగి ఉంటాయి. ఇవి నోటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఈ ఆకులను నమలడం వల్ల నోటిలోని బ్యాక్టీరియా తగ్గుతుంది. ఇవి కావిటీస్, దుర్వాసన, ఇతర నోటి ఇన్‌ఫెక్షన్ల ప్రమాదాన్ని తగ్గిస్తాయని నిపుణులు అంటున్నారు. డాండెలైన్ ఆకులలో విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు, ప్రోటీన్లు, ఇతర ఖనిజాలు ఉంటాయి. ఇవి శరీరానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. జలుబు, దగ్గు వంటి కాలానుగుణ సమస్యల నుంచి ఉపశమనం పొందడంలో ఇవి సహాయపడతాయి.

# హెల్త్ అలర్ట్.. నాలుక పై తెల్లగా ఉందా..?



ఉదయం లేవగానే మీ నాలుకపై తెల్లటి పొర కనిపిస్తే.. దీన్ని మామూలుగా తీసుకోవద్దు. ఇది చిన్న సమస్యలా అనిపించినా.. కొన్నిసార్లు మీ శరీరంలో ఉన్న లోపాలకు ఇది ఓ సంకేతం కావచ్చు. ప్రతి ఉదయం మీ నాలుకపై తెల్లటి పొర కనిపిస్తే.. తేలిగ్గా తీసుకోవద్దు. ఇది శరీరంలో హానికర పదార్థాలు పేరుకుపోయిన సంకేతం కావచ్చు. కొన్నిసార్లు ఇతర ఆరోగ్య సమస్యలు కూడా దీనికి కారణం అవుతాయి. నిజమైన కారణం తెలుసుకుని వెంటనే డాక్టర్ సలహా తీసుకోవడం ముఖ్యం. నాలుకను రోజూ క్లీన్ చేసుకోవడం.. బాడీని హైడ్రేట్ గా ఉంచేలా తగినన్ని నీళ్ళు తాగడం చాలా అవసరం. ఉదయాన్నే నాలుకపై తెల్లటి పొర కనిపించడం ఓ హెల్త్ ఇష్యూకి సంకేతం. ముఖ్యంగా జీర్ణ సమస్యలు, డీహైడ్రేషన్, నోటి శుభ్రత లోపించడం, రోగనిరోధక శక్తి తగ్గడం లేదా ఫంగస్ ఇన్ఫెక్షన్ వల్ల ఇది రావచ్చు. బాడీలో మలినాలు బయటకు వెళ్లకపోతే.. నోరు పొడిబారితే బ్యాక్టీరియా, ఫంగస్ పెరుగుతాయి. దీని ప్రభావం నాలుకపై తెల్ల పొరలా కనిపిస్తుంది. ఇది నిరంతరం ఉంటే వైద్యుడిని సంప్రదించడం మంచిది. నాలుకపై తెల్లటి పొర రావడానికి గల ప్రధాన కారణాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. తిన్న ఫుడ్ సరిగా జీర్ణం కాకపోతే.. కడుపులో గ్యాస్, మలబద్ధకం వంటి ప్రాబ్లమ్స్ ఉంటే నాలుకపై తెల్లటి పొర వస్తుంది. ముఖ్యంగా లివర్ సరిగా పనిచేయకపోతే.. బాడీలో ఆహార అవశేషాలు పేరుకుపోతే ఈ లక్షణం బయటపడుతుంది. శరీరంలో సరిపడా నీరు లేకపోతే నోరు ఎండిపోతుంది. దాంతో బ్యాక్టీరియాలు పెరిగి నాలుకపై తెల్లటి పొరను క్రియేట్ చేస్తాయి. వేసవిలో ఎక్కువగా కాఫీ, టీ తీసుకునే వారిలో ఇది కామన్ ప్రాబ్లమ్. నాలుకపై ఏర్పడే తెల్లటి పొర ఓరల్ థ్రష్ అనే ఫంగల్ ఇన్ఫెక్షన్ వల్ల కూడా రావచ్చు. డయాబెటిస్ ఉన్నవారికి, పెద్ద వయస్సు కలిగిన వ్యక్తులు, ఎక్కువకాలం యాంటీబయాటిక్స్ వాడేవారికి ఇది తరచుగా కనిపిస్తుంది. నాలుకపై తెల్లటి లేదా కొద్దిగా పసుపు రంగు పొరతో పాటు మంట, నొప్పి కూడా ఉండవచ్చు. మీ బాడీలో ఇమ్యూన్ సిస్టమ్ వీక్‌గా ఉంటే వైరస్‌లు, బ్యాక్టీరియాలు, ఫంగస్‌లు ఈజీగా పెరుగుతాయి. దీని ప్రభావం నాలుకపై తెల్లటి పొర రూపంలో స్పష్టంగా కనిపిస్తుంది. ఇది బాడీ ఇన్ఫెక్షన్లను ఎదుర్కోవడంలో ఫెయిల్ అవుతుందన్న సంకేతం. చాలా మంది పళ్లను శుభ్రం చేసుకుంటారు కానీ నాలుకను క్లీన్ చేయడం మర్చిపోతారు. ప్రాపర్ హైజీన్ లేకపోతే నాలుకపై ఫుడ్ పార్టికల్స్, బ్యాక్టీరియా పేరుకుపోయి తెల్ల పొరను క్రియేట్ చేస్తాయి. దీని వల్ల దుర్వాసన కూడా రావచ్చు. నాలుకపై తెల్లటి పొర తరచుగా కనిపించడం మామూలు విషయం కాదు. ఇది బాడీ లోపల ఉన్న సమస్యలకు సంకేతం కావచ్చు. ఆలస్యం చేయకుండా డాక్టర్లను కలిసి ప్రాపర్ చెకప్ చేయించుకోవడం ద్వారా హెల్త్ ని మెరుగుపరచుకోవచ్చు. అలాగే సరిపడా నీరు తాగడం, నాలుకను రోజూ శుభ్రంగా ఉంచడం ఆరోగ్యానికి మంచిది.

## మునగాకు నీరు తాగడం వల్ల ఇన్ని లాభాలా..?




మునగాకు దాని సూక్ష్మపోషకాల కారణంగా ఆహారంగా, ఔషధంగా రెండు రకాలుగా పురాతన కాలం నుండి ఉపయోగించబడుతోంది. ఉదయాన్నే పరగడుపున మునగాకు టీ తీసుకుంటే శరీరంలోని వివిధ వ్యాధులు, పోషక లోపాలను తొలగించడానికి బెస్ట్ మెడిసిన్‌లా ఉపయోగపడుతుందని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మునగాకు నీరు జీవక్రియను మెరుగుపరుస్తుంది. తినాలన్న కోరికను తగ్గించడం ద్వారా బరువు తగ్గడానికి సహాయపడుతుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. డయాబెటిక్ రోగులకు, ప్రీ డయాబెటిక్ లక్షణాలను ఎదుర్కొంటున్నవారికి ప్రయోజనకరంగా ఉంటుంది. మునగాకులో పోషకాలు సమృద్ధిగా ఉంటాయి.మునగాకులో అవసరమైన విటమిన్లు (ఎ, సి, ఇ), ఖనిజాలు (కాల్షియం, పొటాషియం, ఇనుము) యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. దీనిలోని యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు నొప్పులను తగ్గిస్తాయి. ఇది ఎముక సాంద్రత, బోలు ఎముకల వ్యాధి నివారణకు ముఖ్యమైన పోషకాలను అందిస్తుంది. మునగాకులోని నేచురల్ డిటాక్సిఫైయింగ్ గుణాలు కాలేయం, మూత్రపిండాల పనితీరుకు సహాయపడతాయి. శరీరాన్ని నిర్విషీకరణ చేస్తాయి. శక్తి స్థాయిలను పెంచుతాయి. థైరాయిడ్‌ను రెగ్యులేట్ చేసే న్యాచురల్ మెడిసిన్ మునగాకు. మునగాకు నీరు జీవక్రియను మెరుగుపరుస్తుంది. తినాలన్న కోరికను తగ్గించడం ద్వారా బరువు తగ్గడానికి సహాయపడుతుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. డయాబెటిక్ రోగులకు, ప్రీ డయాబెటిక్ లక్షణాలను ఎదుర్కొంటున్నవారికి ప్రయోజనకరంగా ఉంటుంది. విటమిన్ ఇ, ఇనుము సమృద్ధిగా ఉన్న మునగాకు ఆరోగ్యకరమైన చర్మాన్ని అందిస్తుంది. మొటిమలను తగ్గిస్తుంది,. జుట్టు పెరుగుదలను ప్రేరేపిస్తుంది. ఐరన్ స్థాయిలను మెరుగుపరచడం ద్వారా రక్తహీనత చికిత్సకు సహాయపడుతుంది. చెడు కొలెస్ట్రాల్ పెరిగినప్పుడు శరీరంలో వివిధ సమస్యలు తలెత్తడం ప్రారంభిస్తాయి. కొలెస్ట్రాల్‌ను అదుపులో ఉంచుకోవడం చాలా ముఖ్యం. పాల నుంచి లభించే క్యాల్షియం, పెరుగు నుంచి పొందే ప్రోటీన్లను మునగాకు నుంచి పొందవచ్చు



# వేడి వేడిగా ఉన్న ఆహారం తింటున్నారా..!

చాలా వేడి వేడిగా ఉండే ఫుడ్ తినడం ఎవరికి ఇష్టం ఉండదు చెప్పండి. చాలా మంది ఎంతో ఇష్టంగా వేడి వేడి రైస్ లేదా ఇతర ఆహారపదార్థాలు తింటుంటారు. మరీ ముఖ్యంగా వర్షాకాంలో ఎక్కువ మంది వేడి వేడి ఆహారం తినడానికే ఎక్కవ మక్కువ చూపిస్తారు. కానీ ఇలా వేడి ఆహారం తీసుకోవడం ఆరోగ్యానికి అస్సలే మంచిది కాదు అని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. చాలా వేడి వేడిగా ఉండే ఫుడ్ తినడం ఎవరికి ఇష్టం ఉండదు చెప్పండి. చాలా మంది ఎంతో ఇష్టంగా వేడి వేడి రైస్ లేదా ఇతర ఆహారపదార్థాలు తింటుంటారు. మరీ ముఖ్యంగా వర్షాకాంలో ఎక్కువ మంది వేడి వేడి ఆహారం తినడానికే ఎక్కవ మక్కువ చూపిస్తారు. కానీ ఇలా వేడి ఆహారం తీసుకోవడం ఆరోగ్యానికి అస్సలే మంచిది కాదు అని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. ఇప్పుడు మనం దాని గురించే తెలుసుకుందాం. 65 డిగ్రీల కంటె ఎక్కువ ఉష్ణోగ్రత ఉన్న ఆహార పదార్థాలు లేదా పానీయాలు తీసుకోవడం వలన అనేక సమస్యలు ఎదురు అవుతాయంట. మరీ ముఖ్యంగా అన్న వాహికలోని సన్నని పొర కాలిపోతుందంట. దీని వలన భవిష్యత్తులో అనేక సమస్యలు ఏర్పడే ప్రమాదం ఉంది. అందుకే ఎట్టి పరిస్థితుల్లో అతిగా వేడి ఉండే ఆహారాలు తీసుకోకూడదంటున్నారు ఆరోగ్య నిపుణులు. అదే విధంగా కొన్ని సార్లు వేడి వేడి ఆహారం లేదా టీ, కాఫీ వంటి డ్రిరక్స్ తాగుతున్నప్పుడు నాలుక లేదా కడుపులో వేడిగా, కాలి నట్లుగా అనిపిస్తుంది. ఇలాంటి సమయంలో మరోసారి అస్సలే వేడి ఫుడ్ తీసుకోకూడదంట. దీని వలన కడుపులో మంట కణజాలంలో మార్పులు సంభవించి, క్యాన్సర్‌కు దారితీసే ప్రమాదం ఉన్నదంట. కొన్ని సార్లు వేడి వేడి అన్నం తినాలంటే ఇబ్బంది ఏర్పడుతుంది. ముఖ్యంగా నాలుక చాలా సున్నితంగా కాలినట్లు అనిపించడంతో ఆహారం తీసుకోవడం కష్టమవుతుంది. అయితే అలాంటి సందర్భాల్లో వేడి వేడి అన్నం అస్సలే తీసుకోకూడదంట. ఇది మీ శరీరానికి ఒక హెచ్చిరికగా భావించాలంట. లేకపోతే అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందంట. అలాగే చాలా మందికి ధూమపానం, మద్యపానం చేయడం అలవాటు ఉంటుంది. అయితే అలాంటి వారు అస్సలే వేడి వేడి ఆహారం తీసుకోకూడదంట. దీని వలన నోటిలోని శ్లేష్మ పొర పొగాకు వలన ప్రభావితం అవుతుంది. అటువంటి సమయంలో వేడి వేడి ఆహారం తీసుకోవడం వలన సమస్య మరింత ఎక్కువ అయ్యి నోటి క్యాన్సర్ వచ్చే ఛాన్స్ ఉంటుందంట.

తెలంగాణ
TELANGANA MUCHATLU
TELTEL/2023/88710
ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
వరంగల్ | గురువారం-24- జూలై - 2025 | సంపుటి : 3 | సంచిక : 58 | పేజీలు - 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in



# నరికిన చెట్ల స్థానంలో మొక్కలు పెంచాలి

- కంచగచ్చిబౌలిలో చెట్ల నరికివేతపై మరోసారి సంచలన వ్యాఖ్యలు చేసిన సుప్రీంకోర్టు
- పర్యావరణ పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని ఆదేశం
- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే అధికారులను జైలుకు పంపిస్తామని హెచ్చరిక

**హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)**

కంచగచ్చిబౌలిలో చెట్ల నరికివేతపై సుప్రీంకోర్టు బుధవారం మరోసారి సంచలన వ్యాఖ్యలు చేసింది. నరికిన చెట్ల స్థానంలో మొక్కలు నాటి పర్యావరణాన్ని పునరుద్ధరించాలని అధికారులకు సూచించింది.

మిగతా 4లో

# బీసీ రిజర్వేషన్ బిల్లును అడ్డుకొంటున్న కేంద్రం



- బీసీ రిజర్వేషన్లను కేంద్రం ఆమోదిస్తేనే..
- స్థానిక సంస్థల ఎన్నికల్లో బలహీన వర్గాలకు న్యాయం జరుగుతోంది
- బీసీ కుల గణన విజయవంతంగా నిర్వహించాం
- గత వందేళ్లుగా వాయిదా పడిన కుల గణనను నెల రోజుల్లోనే పూర్తి చేశాం
- సీఎం రేవంత్ రెడ్డి

**న్యూఢిల్లీ, (తెలంగాణ ముచ్చట్లు)**

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు సెప్టెంబర్ 30లోగా నిర్వహించాలని నిర్ణయించామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్లను కేంద్రం ఆమోదిస్తేనే.. స్థానిక సంస్థల ఎన్నికల్లో బలహీన వర్గాలకు న్యాయం జరుగుతోందని ఆయన పేర్కొన్నారు. దేశ రాజధాని న్యూఢిల్లీ పర్యటనలో భాగంగా బుధవారం సీఎం రేవంత్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. బీసీ కుల గణన విజయవంతంగా నిర్వహించామన్నారు. బీసీ కుల గణనతో దేశానికే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందని చెప్పారు.

మిగతా 4లో

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు బీఆర్ఎస్ పార్టీకి మలుపు




- స్థానిక సంస్థల ఎన్నికలకు మా పార్టీ సిద్ధం
- ఎన్నికలకు బీఆర్ఎస్ కార్యకర్తలు సన్నద్ధం కావాలి
- బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)**

స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు బీఆర్ఎస్ పార్టీకి మలుపు అన్నారు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. స్థానిక సంస్థల ఎన్నికలకు తమ పార్టీ సిద్ధమని కేటీఆర్ చెప్పారు. లోకల్ బాడీ ఎన్నికలు బీఆర్ఎస్ పార్టీకి ప్రీ ఫైనల్స్ లాంటివన్నారు. ఎన్నికలకు బీఆర్ఎస్ కార్యకర్తలు సన్నద్ధం కావాలని కూడా ఈ సందర్భంగా కేటీఆర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మళ్ళీ కేసీఆర్ కీలకం కావాలంటే.. స్థానిక సంస్థల ఎన్నికలు ముఖ్యమని కేటీఆర్ చెప్పారు. బుధవారం తెలంగాణ భవన్లో కేటీఆర్ పార్టీ శ్రేణులతో భేటీ అయిన సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేశారు.

మిగతా 4లో

# బండారు దత్తాత్రేయకు ఉపరాష్ట్రపతి పదవి ఇవ్వండి

ప్రధాని మోదీకి సీఎం రేవంత్ రిక్వెస్ట్

4లో



# బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు..

### కండువా కప్పి ఆహ్వానించిన కేటీఆర్

**హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)**

హైదరాబాద్ : స్థానిక సంస్థల ఎన్నికల్లో బంపర్ మెజార్టీతో బీఆర్ఎస్ పార్టీ గెలుస్తుందని, కాంగ్రెస్ కార్యకర్తల్లాగా పనిచేస్తున్న అధికారులంతా అప్పుడు సెట్ రైట్ అవుతారని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారక రామారావు అన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు స్థానిక సంస్థల ఎన్నికలు ప్రీ ఫైనల్ లాంటివని, కేటీఆర్ టికెట్ ఎవరికి ఇచ్చినా వారిని గెలిపించుకోవాలని పార్టీ క్యాడర్‌కు సూచించారు. వికారాబాద్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నేతలు భారీ సంఖ్యలో బుధవారంబీఆర్ఎస్‌లో చేరారు.

మిగతా 4లో

# వైద్యశాఖలో 309 మంది అసోసియేట్ ప్రొఫెసర్లకు ప్రొఫెసర్లుగా పదోన్నతులు

**హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)**

రాష్ట్రంలోని వైద్య కళాశాలల్లో 33 స్పెషాలిటీ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న 309 మంది అసోసియేట్ ప్రొఫెసర్లకు ప్రొఫెసర్లుగా పదోన్నతులు లభించాయి. ఈ మేరకు ప్రభుత్వం జీఓలు జారీ చేసింది. ఈ క్రమంలో త్వరలోనే అసిస్టెంట్ ప్రొఫెసర్లకు, అసోసియేట్ ప్రొఫెసర్లుగా పదోన్నతులు లభించనున్నాయి. సర్కార్ ఇటీవలే 607 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చిన విషయం తెలిసిందే. దరఖాస్తుల ప్రక్రియ కొనసాగుతుంది. మరో 714 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి ఆర్థిక శాఖ ఆమోదం తెలిపింది. మెడికల్ కాలేజీల అభివృద్ధి, ఫ్యాకల్టీ కొరతను అధిగమించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను నేషనల్ మెడికల్ కమిషన్ ఇటీవల ప్రశంసించింది. ఒక్క సీటుకు కూడా కోత పెట్టకుండా, ఒక్క రూపాయి జరిమానా విధించకుండా అన్ని ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు అనుమతులు కొనసాగిస్తున్నట్టు ఎన్ఎంసీ వెల్లడిరచింది.





# తెలంగాణపై వరుణుడి ఉగ్రరూపం

అత్యంత భారీ వర్ష హెచ్చరిక

**హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)**

ఉత్తర తెలంగాణ జిల్లాల్లో అతి భారీ వర్షా లు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ అత్యంత కీలక హెచ్చరిక జారీ చేసింది. కొన్ని జిల్లాల్లో 20 సెంటీమీటర్లకుపైగా వర్షపాతం నమోదు అయ్యే అవకాశముందని అంచనా వేసింది. వరుసగా కురుస్తున్న వర్షా లతో ఇప్పటికే నదులు, వాగులు పొంగిపొర్లుతున్న వేళ.. తాజాగా విడుదలైన ఈ హెచ్చరిక ఆ ప్రాంత ప్రజల్లో గుబులు రేపుతోంది. అదిలాబాద్, కొమరం భీమ్, మంచిర్యాల్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో అత్యంత భారీ వర్షా లు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడిరచింది. ఈ ప్రాంతాల్లో తక్కువ సమయంలోనే భారీ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల్, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో అతి భారీ వర్షా లు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ అధికారులకు అప్రమత్తం చేయగా.. లోతట్టు ప్రాంతాల్లో ప్రజలను ఖాళీ చేయించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. విద్యుత్, రవాణా, డ్రైనేజ్ వ్యవస్థలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని స్థానిక అధికారులకు కలెక్టర్స్ సూచించారు.

# మహిళలకు తెలంగాణ సర్కార్ గుడ్‌న్యూస్

**హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)**



తెలంగాణ ప్రభుత్వం మహిళల కోసం ఉచిత బస్సు సదుపాయాన్ని కల్పిస్తున్న విషయం తెలిసిందే. మహాలక్ష్మి పథకంలో భాగంగా 18 సంవత్సరాలు దాటిన యువతులు, మహిళలకు నెలకు రూ.2500 అందించేందుకు సర్కార్ సిద్ధమవుతోంది. ఈనెల 25వ తేదీన జరిగే కేబినెట్ సమావేశంలో దీనిపై చర్చించనున్నట్లు తెలుస్తోంది. అన్ని విభాగాల నుంచి కేబినెట్ సమావేశంలో నివేదికలు పంపించాలని సీఎస్ రామకృష్ణారావు అధికారులకు సూచించారు. అలాగే బీసీ రిజర్వేషన్ ఆర్డినెన్స్ ముసాయిదా గవర్నర్ వద్ద పెండిరగ్‌లో ఉండటంతో దానిపై కూడా ఈ కేబినెట్ భేటీలో చర్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో మహాలక్ష్మి పథకం అమలుకు హామీ ఇచ్చింది. ఇందులో భాగంగా అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను నెరవేరుస్తోంది. ఈ స్కీమ్ ద్వారా ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు నేరుగా నగదు బదిలీ చేయడం ద్వారా వారి జీవితాల్లో గణనీయమైన మార్పు తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది. నెలకు రూ.2,500 ఆర్థిక సహాయం మహిళలకు అందించాలని భావిస్తోంది.

# బీజేపీలో కుల రాజకీయాలకు తావులేదు

- ధర్మపురి అర్వింద్ ఆసక్తికర వ్యాఖ్యలు
- మధ్యప్రదేశ్‌లో వరుసగా బీసీ నాయకులే ముఖ్యమంత్రులుగా ఉన్నారని వెల్లడి
- మోదీ నాయకత్వంలో బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా

4లో



గురువారం-24- జూలై 2025

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



# బీసీ రిజర్వేషన్ బిల్లును అడ్డుకొంటున్న కేంద్రం

(3వ పేజీ తరువాయి)

ఈ సర్వే ద్వారా 3.55 కోట్ల మంది వివరాలు సేకరించామని తెలిపారు. గత వందేళ్లుగా వాయిదా పడిన కుల గణనను నెల రోజుల్లోనే పూర్తి చేశామని వివరించారు. తెలంగాణ అసెంబ్లీలో రెండు తీర్మానాలు చేసి పార్లమెంట్‌కు సైతం పంపామని ఆయన గుర్తు చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లు రూపొందించామన్నారు. స్థానిక సంస్థల్లో రాజకీయ రిజర్వేషన్ల కోసం తీర్మానం చేసి పంపామని తెలిపారు. కానీ ఈ బిల్లులను ఆమోదించకుండా జాప్యం చేస్తోందంటూ కేంద్రంపై సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా నిప్పులు చెరిగారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతోపాటు పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీతో సమావేశమై.. కుల గణన, రిజర్వేషన్లపై చర్చిస్తామని స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదం కోసం రాహుల్ గాంధీ ద్వారా కేంద్రంపై ఒత్తిడి తీసుకొస్తామన్నారు. అలాగే మిగతా పక్షాలను కలుపుకొని కేంద్రంపై ఒత్తిడి తీసుకొస్తామని చెప్పారు. కేంద్రం మెడలు వంచి అయినా సరే బీసీ రిజర్వేషన్లు సాధిస్తామని ప్రకటించారు. అలాగే పార్లమెంట్ ఉభయ సభల్లోని కాంగ్రెస్ ఎంపీలను కలిసి.. వారికి సైతం ఈ రిజర్వేషన్లపై వివరిస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అయితే బీసీ రిజర్వేషన్లపై తెలంగాణలోని బీజేపీ నేతలు వితండవాదం చేస్తున్నారని మండిపడ్డారు. బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు వాదన వింతగా ఉందన్నారు. మీరు ఇచ్చిన హామీలను మీరే అమలు చేసుకోవాలంటున్నారని.. అంటే కాంగ్రెస్, బీజేపీకి వేర్వేరు రాజ్యాంగాలు ఉంటాయా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారంటూ బీజేపీ నేతలపై సీఎం రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. గుజరాత్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్రలో ముస్లిం రిజర్వేషన్లు కొనసాగుతున్నాయని గుర్తు చేశారు. బీసీ రిజర్వేషన్లను అడ్డుకునేందుకు సాకులు వెతుకుతున్నారంటూ ఆ పార్టీ నేతల తీరును ఎండగట్టారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు బీఆర్ఎస్ పార్టీకి మలుపు



(3వ పేజీ తరువాయి)

లోకల్ బాడీ ఎన్నికలను ఆషామాషీగా తీసుకోవద్దన్న కేటీఆర్.. పోటీచేసే అభ్యర్థులపై స్థానిక బీఆర్ఎస్ నేతలు ఏకాభిప్రాయానికి రావాలన్నారు. 'పార్టీ పరంగా ఎన్నికల్లో ప్రతిష్ఠాత్మకంగా కొట్లాడుతాం. అభ్యర్థులకు అండగా ఉంటాం. ఇంటింటికి తిరిగి బీఆర్ఎస్ క్యాడర్.. కాంగ్రెస్ హామీలు, మోసాలు చెప్పాలి. కాంగ్రెస్‌కు కర్రు కాల్చి వాత పెట్టకుంటే భవిష్యత్తులో మళ్ళీ నష్టపోతాం. బాల్కొండ పోలీస్ స్టేషన్‌లో కాంగ్రెస్ నేతలు ప్రెస్ మీట్ పెట్టడం దారుణం. రేషన్ కార్డులు ఇవ్వటం గొప్ప పని కాదు.. అది ప్రభుత్వం బాధ్యత. బీఆర్ఎస్ హయాంలో ఆరున్నర లక్షల రేషన్ కార్డులు ఇచ్చాం. మల్కాజిగిరిలో ఇద్దరు కాంగ్రెస్ గుండాల ప్రవర్తనకు బుద్ధి చెప్తాం. లోకల్ బాడీ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేస్తే.. కాంగ్రెస్ గూండాలు లైన్ లోకి వస్తారు. ఆరిపోయే దీపానికి వెలుగు ఎక్కువ అన్నట్లు .. రేవంత్ రెడ్డికి లొల్లి ఎక్కువ. ఆరు గ్యారంటీల్లో.. మూడు మోసాలను ప్రజలకు వివరించాలి. ఒక్కో ముసలమ్మకు రేవంత్ ప్రభుత్వం 40వేల బాకీ ఉంది. పాలిచ్చే బర్రెను కాదని.. ఎగిరి తన్నే దున్నపోతును తెచ్చుకున్నామని ప్రజలు భావిస్తున్నారు. నాట్లు అప్పుడు కాకుండా.. ఓట్లు అప్పుడు రైతుబంధు వేసి సంబురాలు చేసుకోమంటున్నాడు. ప్రభుత్వాన్ని నడిపే సమర్థత లేక.. రేవంత్ రెడ్డి కేసీఆర్ పై పడి ఏడుస్తున్నాడు. వచ్చే ఎన్నికల్లో వికారాబాద్ జిల్లాలో కాంగ్రెస్ ఒక్క సీటును కూడా గెలవనీయం. ఎవరు గాడిదో.. ఎవరు గుర్రమో ప్రజలకు అర్థమైంది. కేసీఆర్‌కు నిజమైన తమ్ముడిగా జగదీష్ రెడ్డి వీరోచిత పోరాటం చేస్తున్నారు. మళ్ళీ అధికారంలోకి వచ్చాక.. ప్రభుత్వానికి, పార్టీకి సమ న్యాయం చేస్తాం.' అని కేటీఆర్ చెప్పుకొచ్చారు.

# బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు..

(3వ పేజీ తరువాయి)

తెలంగాణ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో కేటీఆర్ వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ శ్రేణులు ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించి చెప్పాలన్నారు. పాలిచ్చే బర్రెను పక్కనపెట్టి ఎగిరితన్నే దున్నపోతును తెచ్చుకున్నట్టు అయిందని తెలంగాణ ప్రజలు బాధపడుతున్నారని కేటీఆర్ చెప్పారు. ఆరు గ్యారంటీల పేరుతో అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, బుధవారంతెలంగాణ ప్రజలను దారుణంగా మోసం చేసిందన్నారు. మీసేవ కార్యాలయాల్లో ఇచ్చే రేషన్ కార్డులను జారీచేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్దపెద్ద సభల్లో గప్పాలు కొట్టుకుంటున్నాడని విమర్శించారు.

ఆయన ఇంకా మాట్లాడుతూ.. 'స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపిటీసీలు, జడ్పీటీసీలుగా గెలువండి. మిమ్మల్ని ఏ అధికారి వేధించడు. కాంగ్రెస్ పట్ల ప్రజల్లో ఉన్న అంతులేని వ్యతిరేకతను అందిపుచ్చుకోవాలి. అభ్యర్థితో సంబంధం లేకుండా కారు గుర్తుకు ఓటువేసే లాగా ప్రజలను చైతన్యపరిస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో వికారాబాద్ నియోజకవర్గంలోని అన్ని మండలాలు, జిల్లా పరిషత్ స్థానం బీఆర్ఎస్‌దే అవుతుంది. సమైక్య పాలనలో తెర్లు అయిన తెలంగాణను బాగు చేయాలన్న లక్ష్యంతో పదేండ్లు



అధికారంలో ఉండి దీక్షగా పనిచేశాం. కేసీఆర్ నాయకత్వంలో ఓ తపస్సులాగా తెలంగాణలోని సబ్బండ వర్ణాల సంక్షేమం కోసం పాటుపడ్డాం. ఆనాడు ప్రజల కోసం పనిచేస్తూ పార్టీ నాయకులను పట్టించుకోకపోవడం వాస్తవం. రేపు అధికారంలోకి వచ్చాక గతంలో చేసిన తప్పును పునరావృతం చేయం. అటు ప్రభుత్వాన్ని, ఇటు పార్టీని సమన్వయం చేసుకుంటూ పార్టీ కార్యకర్తలు, నాయకులను కళ్లలో పెట్టుకుని చూసుకుంటాం' అన్నారు. 'వికారాబాద్ ప్రజల దశాబ్దాల స్వప్నమైన జిల్లాను ఏర్పాటు చేసి సరిగా చెప్పుకోలేపోయాం. వికారాబాద్‌కు మెడికల్, నర్సింగ్ కాలేజీ వస్తుందని కలలో కూడా ఎవరూ అనుకోలేదు. కానీ కేసీఆర్ దాన్ని సాకారం చేశారు. పెన్షన్లు 2000 అవుతాయని, రైతుబంధు ఠంచన్‌గా పడుతుందని, రుణమాఫీ అవుతుందని, రైతు బీమా చేస్తారని, బాలింతలకు కేసిఆర్ కిట్ ఇస్తామని ఎవరూ ఊహించలేదు. కానీ అవన్నీ చేసి చూపించాం. అయితే వాటిని సరిగా ప్రజలకు చెప్పుకోలేకపోయాం. ఆడబిడ్డలకు 300 కోట్ల రూపాయలు వడ్డీలేని రుణాలను ఇచ్చి ఏదో ఘనకార్యం చేసినట్టు కాంగ్రెస్ సంబురాలు చేసుకుంటుంది. కానీ కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆడబిడ్డలకు 3000 కోట్ల రూపాయల వడ్డీలేని రుణాలు ఇచ్చారు. కానీ ఏనాడూ దాన్నొక గొప్ప పనిలాగా చెప్పుకోలేదు. బీఆర్ఎస్ హయాంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని ముఖ్యమంత్రితో సహా కాంగ్రెస్ నేతలు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు. కాని అధికారంలో ఉన్న తొమ్మిదేళ్లు 6.5 లక్షల రేషన్ కార్డులను అర్హులకు ఇచ్చాం. ఒక్క రంగారెడ్డి జిల్లాలోనే 90 వేల కార్డులు ఇచ్చాం. అయితే ఈ పనులు అన్నింటిని ఏవో ఘనకార్యాలుగా మేము ఎన్నడూ భావించలేదు. ప్రజలకు రొటీన్‌గా చేసేవే అనుకున్నాం. అయితే మీసేవ సెంటర్‌లో ఇచ్చే రేషన్ కార్డులకు కూడా ప్రస్తుత కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్దపెద్ద సభలు పెట్టి చెప్పుకుంటున్నాడు' అని కేటీఆర్ విమర్శించారు.

# బండారు దత్తాత్రేయకు ఉపరాష్ట్రపతి పదవి ఇవ్వండి

◆ మోదీకి సీఎం రేవంత్ రిక్వెస్ట్

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)



ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామా దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. ధన్‌ఖడ్ రాజీనామాపై రకరకాల ఊహాగానాలు తెరమీదకు వస్తున్నాయి. ఇప్పటికే ఆయన రాజీనామాకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారు. అటు మోదీ సైతం ధన్‌ఖడ్ దేశానికి విలువైన సేవలు అందించారంటూ ప్రశంసించారు. మరోవైపు కొత్త ఉపరాష్ట్రపతిగా ఎవరు..? అన్నది ఆసక్తిగా మారింది. ఈ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఉపరాష్ట్రపతి రాజీనామా దురదృష్టకరమన్నారు. ఇదే సమయంలో తెలంగాణకు వైస్ ప్రెసిడెంట్ పోస్ట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. బండారు దత్తాత్రేయకు ఉపరాష్ట్రపతి పదవి ఇవ్వాలని అడిగారు. ఇది ఇండియా కూటమి తరపున కాదని.. తెలంగాణ ప్రజల తరపున అడుగుతున్నట్లు తెలిపారు. మోదీ దత్తాత్రేయకు ఆ పదవి కట్టబెడితే.. తాను ఇండియా కూటమితో మాట్లాడతానని చెప్పారు. ఇప్పటికే దత్తాత్రేయను గవర్నర్ పదవి నుంచి తొలగించారని.. కాబట్టి ఉపరాష్ట్రతి పదవిని ఓబీసీలకు ఇవ్వాలన్నారు. అలా అయితే బీసీలతో పాటు తెలంగాణకు న్యాయం చేసినట్లు అవుతుందని రేవంత్ అన్నారు. బీసీ రిజర్వేషన్లపై బీజేపీ వితండవాదం చేస్తోందని రేవంత్ విమర్శించారు. రాంచందర్ రావు వాదన వింతగా ఉందన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను కాంగ్రెస్సే నెరవేర్చాలని అనడం విడ్డూరంగా ఉందన్నారు. ఎందుకంటే కాంగ్రెస్‌కు ఓ రాజ్యాంగం, బీజేపీకి ఓ రాజ్యాంగం ఉండదని చెప్పారు. బీజేపీ నేతలు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని.. బీసీ రిజర్వేషన్లను అడ్డుకునేందుకు సాకులు వెతుకుతున్నారని ఆరోపించారు. స్థానిక సంస్థల్లో రాజకీయ రిజర్వేషన్ల కోసం తీర్మానం చేసి కేంద్రానికి పంపామని.. కానీ తీర్మానాన్ని ఆమోదించడంలో కేంద్రం జాప్యం చేస్తోందని మండిపడ్డారు. రాహుల్ గాంధీ ద్వారా కేంద్రంపై ఒత్తిడి తీసుకొస్తామని చెప్పారు. రాహుల్, ఖర్గేను కలిసి కులగణనపై చర్చిస్తామన్నారు. తెలంగాణలో చేపట్టిన కులగణన దేశానికే రోల్ మోడల్ అని వ్యాఖ్యానించారు.



# నరికిన చెట్ల స్థానంలో మొక్కలు పెంచాలి

(3వ పేజీ తరువాయి)

లేదంటే అధికారులను జైలుకు పంపిస్తామని మరోమారు హెచ్చరించింది. ఈ మేరకు హెచ్ సీయూ సమీపంలోని కంచగచ్చిబౌలి భూముల వివాదంపై సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరిపింది. ఈ భూమిలో పర్యావరణ పునరుద్ధరణకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం మంగళవారం దాఖలు చేసిన అఫిడవిట్ ను ధర్మాసనం పరిశీలించింది. గత విచారణలో ధర్మాసనం ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా చర్యలు చేపట్టినట్లు తెలిపింది. కంచగచ్చిబౌలి భూముల్లో పనులు నిలిపివేసి పర్యావరణ పునరుద్ధరణకు కృషి చేస్తున్నట్లు అఫిడవిట్ లో పేర్కొంది. ప్రభుత్వం దాఖలు చేసిన అఫిడవిట్ ను పరిశీలించడానికి సమయం కావాలని అమికస్ క్యూరీ కోరడంతో సుప్రీం ధర్మాసనం విచారణను ఆగస్టు 13కు వాయిదా వేసింది కంచగచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిలో చెట్ల నరికివేతపై సుప్రీం కోర్టు సుమోటో విచారణ చేపట్టిన విషయం తెలిసిందే. గత విచారణలో సీజేఐ నేతృత్వంలోని సుప్రీం ధర్మాసనం అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. చెట్ల నరికివేతను వెంటనే నిలిపివేసి, నరికిన చెట్ల స్థానంలో మొక్కల పెంపకం చేపట్టాలని ఆదేశించింది. ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సహా ఉన్నతాధికారులంతా జైలుకు వెళ్లాల్సి ఉంటుందని తీవ్రంగా హెచ్చరించింది. కంచగచ్చిబౌలి అటవీ ప్రాంతంలోనే ప్రత్యేకంగా జైలు నిర్మించి అధికారులను అందులోనే ఖైదు చేయాలని పోలీస్ శాఖను ఆదేశిస్తామని వ్యాఖ్యానించింది. పర్యావరణ పునరుద్ధరణకు చర్యలు చేపట్టి, పర్యావరణానికి జరిగిన నష్టాన్ని పూడ్చేందుకు తీసుకున్న చర్యలను కోర్టుకు తెలియజేయాలంటూ విచారణను వాయిదా వేసింది. తాజాగా ఈరోజు కంచగచ్చిబౌలి భూముల కేసును విచారించింది.

# బీజేపీలో కుల రాజకీయాలకు తావులేదు

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)



బీజేపీలో కుల రాజకీయాలకు తావులేదని నిజామాబాద్ ఎంపీ, బీజేపీ నాయకుడు ధర్మపురి అర్వింద్ పేర్కొన్నారు. తెలంగాణలో రాబోయే రోజుల్లో బీజేపీ అధికారంలోకి వస్తే బీసీ నేత ముఖ్యమంత్రి అవుతారా అని విలేకరులు అడిగిన ప్రశ్నకు ఆయన ఈ విధంగా ఆసక్తికరంగా స్పందించారు. బీజేపీలో కుల రాజకీయాలకు స్థానం లేదని ఆయన స్పష్టం చేశారు. బీసీ నాయకుడు శివరాజ్ సింగ్ చౌహాన్ మధ్యప్రదేశ్‌లో ఇరవై సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా కొనసాగారని గుర్తు చేశారు. ఆయన తర్వాత కూడా అక్కడ బీసీ నాయకుడినే ముఖ్యమంత్రిగా నియమించారని తెలిపారు. బీజేపీ పాలిత అనేక రాష్ట్రాల్లో బీసీ నేతలే ముఖ్యమంత్రులుగా ఉన్నారని ఆయన వెల్లడిరచారు. నరేంద్ర మోదీ నాయకత్వంలో బీజేపీ అధికారంలోకి రావడం పెద్ద కష్టమేమీ కాదని ఆయన అన్నారు. ఆరు నెలల్లోనే పరిస్థితులు పూర్తిగా మారిపోతాయని జోస్యం చెప్పారు. మీరు ముఖ్యమంత్రి అవుతారా అని విలేకరులు అడగగా, తనను అభిమానించే వారందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# టి యు డబ్ల్యూ జే (ఐజేయు) జిల్లా ఉపాధ్యక్షులు గా గోపాల చారి

ఘనంగా సన్మానించిన జర్నలిస్టులు

వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:



టి యు డబ్ల్యూ జే (ఐ జేయు) వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులుగా పెద్దమందడి ఆంధ్రప్రభ సీనియర్ విలేఖరి గోపాల చారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం వనపర్తి మండలం చిట్యాల డి ఎస్ ఫంక్షన్ హాల్ లో టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన కమిటీకి ఉపాధ్యక్షులుగా గోపాల చారి ఎన్నికైన సందర్భంగా.. పెద్దమందడి జర్నలిస్టులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని గోపాల చారి తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు బండి రాజు, నాగరాజు, అశోక్ కుమార్, మన్నెం, బజా శేఖర్,నక్క కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# హరీష్ రావుకు ఘనస్వాగతం పలికిన మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య

**స్టేషన్ ఘనపూర్, తెలంగాణ ముచ్చట్లు:**

స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని మల్లి కుదుర్ల గ్రామాన్ని సందర్శించిన సందర్భంగా మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావుకు ఘన స్వాగతం లభించింది. చిల్పూర్ మండలంలోని చిన్నపెండ్యాల వద్ద బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి, స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య హరీష్‌రావును ఆత్మీయంగా ఆహ్వానించారు.

ఈ సందర్భంగా హరీష్ రావు, హన్మకొండ జిల్లా వేలేరు మండలానికి చేరుకుని ఇటీవల మృతి చెందిన మాజీ జడ్పీటీసీ చాడ సరిత కుటుంబాన్ని పరామర్శించారు.ఆమె దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. భారీ కాన్వాయ్ నడుమ గ్రామంలోకి ప్రవేశించిన హరీష్‌రావుకు గ్రామస్తులు, బీఆర్ఎస్ కార్యకర్తలు ఉత్సాహంగా స్వాగతం తెలిపారు.

ఈ సందర్భంగా తాటికొండ రాజయ్య మాట్లాడుతూ, "అవకాశం వచ్చిన ప్రతీసారి హరీష్ రావుతో ప్రాంతీయ సమస్యలు, అభివృద్ధి అంశాలపై చర్చలు జరుపుతూ, పార్టీ అభ్యున్నతికి కృషి చేస్తున్నాం" అని పేర్కొన్నట్లు సమాచారం.

మాజీ జడ్పీటీసీ చాడ సరిత దశదినకర్మ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు. ఆమె కుటుంబానికి సంఘీభావం తెలుపుతూ, వారి సేవలను గుర్తు చేసుకున్నారు.

ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్ భాస్కర్, తాటికొండ రాజయ్య, చల్లా ధర్మారెడ్డి హాజరై, సరిత చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.నాయకులంతా మాట్లాడుతూ, చిన్న వయసులోనే నాయకత్వ నైపుణ్యం చూపిన సరిత, పార్టీ పట్ల అంకితభావంతో పనిచేసారని కొనియాడారు.



ఆమె మృతి బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. పార్టీ తరఫున అన్ని విధాలా కుటుంబానికి మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు.

# ధర్మసాగర్ మండల కోఆర్డినేటర్‌గా కుర్సపల్లి రమేష్ నియామకం

**బీఆర్ఎస్ శ్రేణుల్లో నూతనోత్సాహం**

**ధర్మసాగర్, తెలంగాణ ముచ్చట్లు:**



బీఆర్ఎస్ పార్టీ ధర్మసాగర్ మండల కోఆర్డినేటర్‌గా కుర్సపల్లి రమేష్‌ను నియమిస్తూ కీలక నిర్ణయం తీసుకున్నారు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి మార్గదర్శకుడైన, తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి, మాజీ శాసనసభ్యులు డాక్టర్ తాటికొండ రాజయ్య.

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పార్టీని గ్రామ స్థాయిలో మరింత బలోపేతం చేయాలన్న ఉద్దేశంతో ఈ నియామకం చేశారు. పార్టీ కార్యకలాపాలకు ఊపొచ్చేలా, స్థానిక సమస్యలకు పరిష్కారం దొరకేలా రమేష్ సమర్థవంతంగా వ్యవహరిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా కుర్సపల్లి రమేష్ మాట్లాడుతూ, "మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటాను. బీఆర్ఎస్ శక్తిని మండలంలో విస్తరింపజేసే విధంగా, కార్యకర్తల ఐక్యతతో పాటు ప్రజల సమస్యలపై కట్టుబాటుతో పని చేస్తాను" అని తెలిపారు.

ఈ నియామకం ధర్మసాగర్ మండలంలోని బీఆర్ఎస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపిందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.

# బాధితునికి ఎల్‌ఓసి అందజేసిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

వనపర్తి నియోజకవర్గం ఖిల్లా ఘనపురం మండలం, మల్కిమియన్ పల్లి గ్రామం

వసురాం తండా కు చెందిన పాత్లవత్ మన్యా నాయక్ మెరుగైన వైద్య చికిత్సలు చేయించుకునేందుకు, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి రూ.1.20,000/, విలువగల ఎల్‌ఓసి నీ బుధవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఇటీవల అనారోగ్యాన్ని గురైన ఆయన కుటుంబం మెరుగైన వైద్య సేవలు పొందేందుకు ఆర్థిక పరిస్థితి సరిగా లేదని వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి నీ, ఎల్‌ఓసి మంజూరు చేయాలని కోరగా అందుకు సానుకూలంగా స్పందించిన, ఆయన ప్రభుత్వం తరపున 1లక్షా 20 వేల రూపాయల విలువగల ఎల్‌ఓసి నీ, మంజూరు చేయించి బాధిత కుటుంబ సభ్యులకి అందజేశారు. తమ వైద్య సేవ కోసం ఎల్‌ఓసి మంజూరు చేయించిన ఎమ్మెల్యే తూడి మేఘరెడ్డి కి, బాధ్యత కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో మండల నాయకులు టి.సాయి చరణ్ రెడ్డి, జిల్లా దిశా కమిటీ మెంబెర్ మూడవత్ రవి నాయక్, బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.







# మాజీ జెడ్పిటిసి చాడ సరిత మరణం బాధాకరం

- సరిత రెడ్డి ఆకస్మాత్తుగా మన నుంచి దూరం కావడం దురదృష్టకరం.
- హుజురాబాద్ ఉప ఎన్నికల్లో సరిత ఎంతో కృషి చేశారు
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు

**హన్మకొండ,తెలంగాణ ముచ్చట్లు:**

మాజీ జడ్పీటీసీ సరిత ఆకస్మాత్తుగా మన నుంచి దూరం కావడం దురదృష్టకరం. హుజురాబాద్ ఉప ఎన్నికల్లో సరిత ఎంతో కృషి చేశారు అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. హన్మకొండ జిల్లా వేలేరు మండల మాజీ జడ్పీటీసీ చాడ సరిత దశదిన కర్మకు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. సరిత కమిట్‌మెంట్ ఉన్న నాయకురాలు అన్నారు

ధర్మసాగర్ నుంచి వేలేరు వరకు డబుల్ రోడ్డు నిర్మాణంలో ఆమె కృషి ఎంతో ఉందని ప్రశంసించారు. దేవాదుల నీళ్లను ఈ ప్రాంతానికి తీసుకురావడంలో కూడా వారి పాత్ర ఉంది. చిన్న వయసులోనే జెడ్పిటిసిగా చాలా మంచి పేరు తెచ్చుకున్నారు. కానీ చాలా చిన్న వయసులోనే తాను మరణించడం దురదృష్టకరమని పేర్కొన్నారు. అధికార పార్టీ నుండి ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా కేసీఆర్ నాయకత్వంలో పనిచేస్తానని బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నారు. వారి మరణం బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నాను. పార్టీ పరంగా అన్ని విధాలుగా సరిత కుటుంబాన్ని ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్ భాస్కర్, తాటికొండ రాజయ్య, చల్లా ధర్మా రెడ్డి, ఇతర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సును ఢీకొట్టిన టిప్పర్

**భీమదేవరపల్లి తెలంగాణ ముచ్చట్లు**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం హనుమకొండ నుండి సిద్దిపేట కు వెళ్లే ఆర్టీసీ బస్సును మంగళపల్లి గ్రామం వద్ద వరంగల్ 1 డిపోకు చెందిన ఆర్టీసీ బస్సును ఉదయం మొరం లోడుతో అతివేగంగా వస్తున్న ఆర్ జె ఓ యు. జి డి 0068 గల టిప్పర్ ఆర్టీసీ బస్సును ఢీకొట్టడం జరిగింది ఈ ప్రమాదంలో ఎవరికి గాయాలు జరగలేదు. ఆర్టిసి బస్సు వెనుక భాగంలో చాలావరకు ధ్వంసం అయినది ఆర్టీసీ



డ్రైవర్ దాసరి బాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు వంగర ఎస్సై దివ్య తెలిపారు





# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్.**

**హసన్ పర్తి, తెలంగాణ ముచ్చట్లు.**

హసన్ పర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం రోజున జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తనిఖీ చేశారు. వర్షాకాలం సీజనల్ వ్యాధుల పట్ల వైద్యులు, సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలను అందించాలని అన్నారు. ఈ సందర్భంగా ఊపి విభాగాన్ని పరిశీలించి పేషెంట్స్ తో మాట్లాడి ఆరోగ్య కేంద్రం ద్వారా అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈఔషధ పోర్టల్ లో ఫార్మసీ కి కావలసిన మందులను ఎలా ఇండెంట్ చేస్తున్నారని ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఉప కేంద్రాలకు మందులను ఏ విధంగా అందిస్తున్నారని వివరాలను వైద్యులను, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు తొలగింపు ప్రతిపాదనలో ఉన్న ఆరోగ్య కేంద్రంలోని పేషంట్ వార్డ్, థియేటర్లను కలెక్టర్ పరిశీలించారు. ఆరోగ్య కేంద్రంలో పరిశుభ్రమైన వాతావరణం ఉండాలని, నిరంతరం పరిశుభ్రతను పాటించాలన్నారు. అవసరమైన మందులు అన్ని ఫార్మసీలు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అయ్యప్ప, యూపీహెచ్ సి వైద్యాధికారి డాక్టర్ రామ్ భార్గవ్,వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

# కేజీబీవీ తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**హసన్ పర్తి, తెలంగాణ ముచ్చట్లు.**

హసన్ పర్తి మండలం చింతగట్టు క్యాంపులోని కేజీబీవీ పాఠశాలను బుధవారం రోజున హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేజీబీవీ కి సంబంధించిన రికార్డులను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. పాఠశాలకు నిత్యవసర సరుకుల సరఫరా గురించి, కూరగాయలు, ఇతర నిత్యావసర సరుకులను తాజాగా ఉన్నాయా లేదా అని తనిఖీ చేశారు. విద్యార్థులకు తయారుచేసిన భోజన పదార్థాలను పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థుల కోసం మండిన భోజనం బాగుందని, విద్యాలయంలో ఆటలు ఆడుకోవడానికి స్పోర్ట్స్ మెటీరియల్ ఉందా అని, ఆటలు ఆడుతున్నారా లేదా అని జిల్లా కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసుకుని వారి ఆరోగ్యానికి సంబంధించిన రికార్డ్స్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి డి వాసంతి, పాఠశాల ప్రత్యేక అధికారి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.





తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



# ట్రంప్ వ్యాఖ్యలపై మరోసారి కేంద్రానికి రాహుల్ గాంధీ ప్రశ్న

- ట్రంప్ కాల్పుల విరమణ చేయించారని కేంద్రం చెబుతుందా? అని వ్యాఖ్య
- కేంద్ర ప్రభుత్వం అలా చెప్పదు.. కానీ అదే నిజమన్న రాహుల్ గాంధీ
- కాల్పుల విరమణ చేయించినట్లు 25 సార్లు ట్రంప్ చెప్పారని వ్యాఖ్య

భారత్ పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణకు తానే ఒప్పించానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పటివరకు పాతికసార్లు చెప్పారని, దీనిపై కేంద్ర ప్రభుత్వం వివరణ ఇవ్వాలని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. పార్లమెంటు ప్రాంగణంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, కేవలం కాల్పుల విరమణ మాత్రమే కాదని, చర్చించాల్సిన అంశాలు చాలా ఉన్నాయని అన్నారు. "కేంద్రం ఏమని చెబుతుంది? ట్రంప్ కాల్పుల విరమణ చేయించారని చెబుతుందా? కానీ అలా చెప్పలేరు. అయితే అదే నిజం. ఇది కేవలం కాల్పుల విరమణ వరకే కాదు, మనం చర్చించాల్సిన చాలా పెద్ద సమస్యలు ఉన్నాయి. కాల్పుల విరమణ చేయించినట్లు 25 సార్లు ట్రంప్ చెప్పారు. అసలు ట్రంప్ ఎవరు? అది ఆయన పని కాదు కదా, ప్రధానమంత్రి సమాధానం ఇవ్వడం లేదు" అని రాహుల్ గాంధీ అన్నారు. భారత్‌పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణకు ఒప్పించామని మంగళవారం కూడా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి అన్నారు. ఈ ఘర్షణలో ఐదు విమానాలు కూలిపోయినట్లు చెప్పారు. కాకపోతే, ఏ దేశానివో మాత్రం వెల్లడిరచలేదు. ఈ ఘర్షణ అణుయుద్ధం వరకు వెళ్లలేదని అన్నారు.




# ఉపరాష్ట్రపతి ఎన్నికలకు కసరత్తు

- ధన్‌కడ్ రాజీనామాతో ఖాళీ అయిన ఉపరాష్ట్రపతి పదవి కోసం త్వరలో ఎన్నికలు
- రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులను నియమించడంలో ఈసీ బిజీ
- రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం ఈసీ ఎన్నికల నిర్వాహణ
- ఆ మేరకు ఉపరాష్ట్రపతి ఎన్నికల కోసం ఈసీ కసరత్తు

జగదీప్ ధన్‌కడ్ రాజీనామాతో ఖాళీ అయిన ఉపరాష్ట్రపతి పదవి కోసం త్వరలో ఎన్నికలు జరగనున్నాయి. అందుకోసం కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే కసరత్తు మొదలుపెట్టింది. ఈ కసరత్తు పూర్తవగానే ఎన్నికల షెడ్యూల్‌ను వెల్లడిరచనుంది. ఇప్పటికే ఉపరాష్ట్రపతి ఎన్నికల కోసం ఎలక్టోరల్ కాలేజీని సిద్ధం చేయడంలో, రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులను నియమించడంలో ఎన్నికల సంఘం బిజీ అయిపోయింది. ఉపరాష్ట్రపతి, రాష్ట్రపతి పదవి ఖాళీకాగానే రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం ఎన్నికల సంఘం ఎన్నికలు నిర్వహిస్తుంది. ఆ మేరకు ఉపరాష్ట్రపతి ఎన్నికల కోసం ఈసీ కసరత్తు చేస్తోంది. అనారోగ్య కారణాలతో తాను ఉపరాష్ట్రపతి పదవి నుంచి తప్పుకుంటున్నానని పేర్కొంటూ జగదీప్ ధన్‌కడ్ సోమవారం రాత్రి రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు తన రాజీనామా పంపారు. రాష్ట్రపతి నిన్న ఆయన రాజీనామాకు ఆమోదం తెలిపారు. అనంతరం కేంద్ర హోంశాఖకు పంపారు. కేంద్ర హోంశాఖ ఉపరాష్ట్రపతి రాజీనామాను ఆమోదించిన విషయాన్ని పార్లమెంట్ ఉభయసభలకు సభాధ్యక్షుల ద్వారా తెలియజేసింది.

# ఆస్ట్రేలియాలో భారతీయ విద్యార్థిపై దాడి

- తీవ్రంగా గాయపడ్డ బాధితుడికి ఆసుపత్రిలో చికిత్స
- భార్యతో కలిసి బయటకు వెళ్లిన సమయంలో ఘటన
- నిందితుల్లో ఒకరిని అదుపులోకి తీసుకున్న పోలీసులు



ఆస్ట్రేలియాలో భారతీయ విద్యార్థిపై కొందరు దుండగులు దాడికి పాల్పడ్డారు. తీవ్రంగా గాయపడ్డ బాధితుడు ఆసుపత్రిలో చేరాడు. ఈ నెల 19న అడిలైడ్‌లో జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పూర్తి వివరాల్లోకి వెళితే.. భారత్‌కు చెందిన చరణ్‌ప్రీత్ సింగ్ తన భార్యతో కలిసి బయటకు వెళ్లారు. తమ కారును పార్కింగ్ ప్లేస్‌లో పార్క్ చేసి, నడిచి వస్తున్న సమయంలో మరో కారులో వచ్చిన ఐదుగురు దుండగులు చరణ్ సింగ్‌పై దాడికి దిగారు. తీవ్రంగా కొట్టడంతో అతడు స్పృహతప్పి పడిపోయాడు. అపస్మారక స్థితిలో ఉన్న అతడిని కొందరు స్థానికులు ఆసుపత్రిలో చేర్పించారు. ఆసుపత్రిలో చరణ్‌ప్రీత్ సింగ్ మాట్లాడుతూ... ఈ దాడి తనను తీవ్రంగా కలిచి వేసిందని, ఇలాంటివి జరిగినప్పుడు తిరిగి భారత్‌కు వెళ్లిపోవాలనిపిస్తుందని ఆవేదన వ్యక్తం చేశాడు. కాగా, ఈ దాడికి పాల్పడిన నిందితుల్లో 20 ఏళ్ల ఓ యువకుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా మిగిలిన నిందితులను కూడా పట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అయితే, కారు పార్కింగ్ విషయంలోనే వివాదం చెలరేగిందని ప్రత్యక్ష సాక్షులు పేర్కొన్నట్లు పలు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడిరచాయి.

# యూకేతో ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్..!




దాదాపు మూడు సంవత్సరాల చర్చల తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ యునైటెడ్ కింగ్‌డమ్ పర్యటన సందర్భంగా భారత్, యూకే కీలకమైన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం పై సంతకం చేయనున్నాయి. అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థతో భారత్ మొదటి ప్రధాన ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం అయిన , బ్రిటిష్ పార్లమెంట్, భారత కేంద్ర మంత్రివర్గం నుండి చట్టపరమైన అనుమతులు పొందిన తర్వాత, బహుశా ఒక సంవత్సరంలోపు అమల్లోకి వస్తుందని భావిస్తున్నారు.

**- ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్‌తో ఏంటి లాభం?**

ఆల్కహాలిక్ పానీయాలు.. స్కాచ్ విస్కీ జిన్‌పై దిగుమతి సుంకాలు వెంటనే 150 శాతం నుండి 75 శాతం తగ్గనున్నాయి. రాబోయే 10 సంవత్సరాలలో 40 శాతానికి తగ్గుతాయి.

ఆటోమొబైల్స్.. ప్రస్తుతం 100 శాతం మించి ఉన్న తయారీ కార్లపై సుంకాలు కోటా విధానం కింద 10 శాతానికి తగ్గుతాయి.

ఇతర వస్తువులు.. సౌందర్య సాధనాలు, సాల్మన్, చాక్లెట్లు, బిస్కెట్లు, వైద్య పరికరాలతో సహా అనేక ఉత్పత్తులపై సుంకాల భారీగా తగ్గనున్నాయి.

వీటితో పాటు యూకేకు ఇండియా చేస్తున్న ఎగుమతుల్లో 99 శాతం భారతీయ ఉత్పత్తులపై సుంకం తగ్గుతుంది. వల్ల ప్రయోజనం పొందే రంగాలలో వస్త్రాలు, పాదరక్షలు, ఆటో భాగాలు, రత్నాలు, ఆభరణాలు, ఫర్నిచర్, క్రీడా వస్తువులు, రసాయనాలు, యంత్రాలు ఉన్నాయి. వీటిలో చాలా వరకు ప్రస్తుతం లో 4 శాతం, 16 శాతం మధ్య సుంకాలను ఎదుర్కొంటున్నాయి. ప్రయోజనం పొందే భారతీయ సంస్థలు..

**వస్త్రాలు/దుస్తులు:** వెల్స్పన్ ఇండియా, అరవింద్ లిమిటెడ్. ఫుట్‌వేర్: బాటా ఇండియా, రిలాక్సో. ఆటోమొబైల్స్, ఎలక్ట్రిక్ వాహనాలు: టాటా మోటార్స్, మహీంద్రా ఎలక్ట్రిక్. ఇంజనీరింగ్: భారత్ ఫోర్జ్. బ్రిటిష్ ప్రభుత్వ అంచనాల ప్రకారం దీర్ఘకాలంలో ఏటా 4.8 బిలియన్లు (రూ.56,150 కోట్లు) పెరుగుతుందని తెలుస్తోంది. భారతీయ దుస్తులు, పాదరక్షలు, ఆహార ఉత్పత్తులపై తగ్గిన ధరల వల్ల బ్రిటిష్ వినియోగదారులు ప్రయోజనం పొందుతారని భావిస్తున్నారు. దాదాపు 90 శాతం వస్తువులపై సుంకాలను భారత్ తగ్గించనుంది. భారతదేశంలో పెరుగుతున్న వినియోగదారుల మార్కెట్‌కు మెరుగైన ప్రాప్యత ద్వారా కి చెందిన డియాజియో (స్కాచ్ విస్కీ) వంటి సంస్థలు, ఆస్టన్ మార్టిన్, జాగ్వార్ ల్యాండ్ రోవర్ (టాటా మోటార్స్ యాజమాన్యంలోనివి) వంటి బ్రిటిష్ లగ్జరీ కార్ల తయారీదారులు గణనీయంగా ప్రయోజనం పొందుతారని భావిస్తున్నారు.



# హిమాచల్‌ప్రదేశ్‌లోని పలు పాఠశాలలకు బాంబు బెదిరింపులు

దేశంలో వరుస బాంబు బెదిరింపులు ఆందోళన కలిగిస్తున్నాయి. పది రోజుల క్రితం దేశరాజధాని ఢిల్లీలోని పలు పాఠశాలలకు వరుస బాంబు బెదిరింపులు వచ్చిన విషయం తెలిసిందే. తాజాగా హిమాచల్ ప్రదేశ్ లోని పలు స్కూల్స్‌కు ఇలాంటి బెదిరింపులే వచ్చాయి. బుధవారం ఉదయం హిమాచల్ ప్రదేశ్‌లోని సిమ్లాలో గల పలు ప్రైవేట్ పాఠశాలలకు బాంబు బెదిరింపులు వచ్చాయి. ఈమెయిల్ ద్వారా ఈ బెదిరింపులు వచ్చాయి. పాఠశాల భవనాల్లో పేలుడు పదార్థాలు ఉంచినట్లు ఆగంతకులు హెచ్చరించారు. దీంతో అప్రమత్తమైన ఆయా పాఠశాలల యాజమాన్యాలు పోలీసులకు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన పోలీసులు బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో పాఠశాలల వద్దకు చేరుకొని తనిఖీలు చేపట్టారు. విద్యార్థులను బయటకు పంపి విస్తృతంగా తనిఖీలు చేశారు. అయితే, ఈ తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలూ, అనుమానాస్పద వస్తువులూ లభించలేదు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు వెల్లడిరచారు. బాంబు బెదిరింపులతో విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. అయితే, ఈ తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలూ, అనుమానాస్పద వస్తువులూ లభించలేదు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు వెల్లడిరచారు. బాంబు బెదిరింపులతో విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.

# దేశంలో భారీ ఉగ్రకుట్ర భగ్నం..

**- నలుగురు ఉగ్రవాదులు అరెస్ట్**

అల్ ఖైదా ఉగ్రవాద సంస్థ భారత్‌లో భారీ దాడులకు ప్లాన్ చేసింది. అయితే అల్ ఖైదా కుట్రను గుజరాత్ కు చెందిన ఏటీఎస్ పోలీసులు భగ్నం చేశారు. అల్ ఖైదాతో సంబంధం ఉన్న నలుగురు ఉగ్రవాదులను అదుపులోకి తీసుకున్నారు. వారిలో ఇద్దరిని గుజరాత్‌లో అరెస్ట్ చేయగా.. ఒకరిని ఢిల్లీలో, మరొకరిని నోయిడా లో అదుపులోకి తీసుకున్నారు. పహల్గామ్ ఉగ్రవాద దాడికి ప్రతీకారంగా భారత్ పాకిస్థాన్‌లోని పలు ఉగ్రస్థావరాలను నేలమట్టం చేసింది. అల్ ఖైదాకు సంబంధించిన ఉగ్రవాద శిబిరాలపై కూడా భారత ఆర్మీ దాడులకు పాల్పడిరది. ఆ సంస్థకు చెందిన పలువురు ప్రముఖులను మట్టుబెట్టింది. దాంతో అప్పట్లోనే అల్ ఖైదా భారత్‌కు వార్నింగ్ ఇచ్చింది. ఈ క్రమంలో ఇండియన్ ఇంటెలిజెన్స్ అధికారులు అప్రమత్తయ్యారు. దేశంలో ఉగ్రవాదుల కదలికలపై నిఘా పెంచారు. ఫలితంగా ఇప్పటికే పలు ఉగ్రకుట్రలు భగ్నం అయ్యాయి. తాజాగా మరో నలుగురు ఉగ్రవాదులను అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం వారిని అధికారులు విచారిస్తున్నారు. ఈ అరెస్టులకు సంబంధించి మరింత సమాచారం తెలియాల్సి ఉంది.



# ఆపరేషన్ సిందూర్‌పై పార్లమెంటులో చర్చకు తేదీ ఖరారు




న్యూఢిల్లీ: పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'పై ఈనెల 29న పార్లమెంటులో ప్రత్యేక చర్చ జరగనుంది. 16 గంటల సేపు చర్చ జరిపేందుకు పార్లమెంట్ బిజినెస్ అడ్వయిజరీ కమిటీ సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం కీలకమైన 'ఆపరేషన్ సిందూర్' అంశంపై ప్రధానమంత్రి ఉభయసభలు, దేశాన్ని ఉద్దేశించి మాట్లాడాలని విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్‌షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడే అవకాశం ఉందని తెలుస్తోంది. తన జోక్యంతోనే ఇండియాపాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ జరిగిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పదేపదే ప్రకటించుకోవడంతో విపక్షాలు ప్రభుత్వాన్ని నిలదీస్తున్నాయి. అసలు ఎలాంటి ఒప్పందం జరిగిందని ప్రశ్నిస్తున్నాయి. భారత్‌పాక్ మధ్య కాల్పుల విరమణకు తానే ఒప్పించానని ట్రంప్ ఇప్పటివరకూ 25 సార్లు చెప్పారని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తెలిపారు. దీనిపై కేంద్రం వివరణ ఇవ్వాలని పార్లమెంటు ప్రాంగణంలో బుధవారం నాడు మీడియాతో మాట్లాడుతూ అన్నారు. దేశభక్తులమని చెప్పుకుంటున్న వారు సమాధానం చెప్పకుండా తప్పించుకుని తిరుగుతున్నారని, ప్రధాని దీనిపై కనీసం ఒక్క ప్రకటనా చేయలేదని అన్నారు. 'ఇది తన పనేనని ప్రకటన చేయడానికి ట్రంప్ ఎవరు? ఇది ఆయన పని కాదు. ప్రధాని ఇంతవరకూ స్పందించకపోవడం వాస్తవం' అని పేర్కొన్నారు.ప్రధాని దీనిపై కనీసం ఒక్క ప్రకటనా చేయలేదని అన్నారు. 'ఇది తన పనేనని ప్రకటన చేయడానికి ట్రంప్ ఎవరు? ఇది ఆయన పని కాదు. ప్రధాని ఇంతవరకూ స్పందించకపోవడం వాస్తవం' అని పేర్కొన్నారు.

# వర్షం నీటితో నిండిన ఢిల్లీ రోడ్లు

- బీజేపీపై ఆప్ విమర్శ





**న్యూఢిల్లీ:** దేశ రాజధానిలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో పలు రోడ్లు జలమయమయ్యాయి. ఈ నేపథ్యంలో ఒక వ్యక్తి, కొందరు పిల్లలు ఈతకొట్టారు. ఢిల్లీలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వంపై ఆప్ నేతలు మండిపడ్డారు. ఢిల్లీలో బుధవారం కురిసిన భారీ వర్షానికి పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. వర్షం నీటితో రోడ్లు నిండిపోయాయి. కాగా, పశ్చిమ వినోద్ నగర్‌లోని రోడ్డులో నడుం లోతుకుపైగా వర్షం నీరు నిలిచింది. దీంతో ఒక వ్యక్తి ఆ నీటిలో ఈతకొట్టాడు. కొందరు పిల్లలు కూడా ఆ నీటిలో ఆడారు. పట్పర్‌గంజ్‌లోని జాతీయ రహదారి 24లో గాలి టబ్‌లో ఒక మహిళ విహరించింది. 'మేం పశ్చిమ వినోద్ నగర్‌లో ఉన్నాం. ఇక్కడ నీరు నిలిచిపోలేదని మా ఎమ్మెల్యే చెబుతున్నారు. నేను ఈత కొట్టి మీకు చూపిస్తా' అని ఒక వ్యక్తి స్థానిక బీజేపీ ఎమ్మెల్యేపై మండిపడ్డాడు. మరోవైపు ఢిల్లీ మాజీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఎమ్మెల్యే అతిషి, ఆ పార్టీ నేతలతోపాటు కాంగ్రెస్ నేతలు కూడా ఈ వీడియో క్లిప్‌స్‌ను సోషల్ మీడియాలో షేర్ చేశారు. సీఎం రేఖా గుప్తా నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వాన్ని వారు దుయ్యబట్టారు. 'ఢిల్లీలో చాలా స్విమ్మింగ్ పూల్స్ ప్రారంభించినందుకు సీఎం రేఖా గుప్తాకు అభినందనలు' అని విమర్శించారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



# ఐఎంఎఫ్ డిప్యూటీ ఎండీ గీతా గోపీనాథ్ పదవికి గుడ్ బాయ్..



అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ గీతా గోపీనాథ్ తన పదవి గురించి కీలక ప్రకటన చేశారు. ఈ ఆగస్టు చివరిలో తన పదవిని వీడి, హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్‌గా తిరిగి చేరనున్నట్లు సోమవారం ప్రకటించారు. భారత సంతతికి చెందిన అమెరికన్ పౌరురాలైన గీతా, ఐఎంఎఫ్‌లో తన ప్రస్థానాన్ని 2019లో చీఫ్ ఎకనామిస్ట్‌గా ప్రారంభించారు. ఆ స్థానంలో మొదటి మహిళగా చరిత్ర సృష్టించిన ఆమె, 2022 జనవరిలో మొదటి డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్‌గా పదోన్నతి పొందారు.

ఐఎంఎఫ్‌లో గీతా గోపీనాథ్ ప్రస్థానం : గీతా గోపీనాథ్ ఐఎంఎఫ్‌లో చేరినప్పటి నుంచి సంస్థకు తన అసాధారణ నైపుణ్యంతో ఎన్నో విజయాలను అందించారు. కోవిడ్ మహమ్మారి, రష్యాఉక్రెయిన్ యుద్ధం వంటి ప్రపంచ ఆర్థిక సంక్షోభాల సమయంలో ఆమె నాయకత్వం ఐఎంఎఫ్‌కు దిశానిర్దేశం చేసింది. ఐఎంఎఫ్ మేనేజింగ్ డైరెక్టర్ క్రిస్టలీనా జార్జివా, గీతాను అసాధారణ బౌద్ధిక నాయకురాలని కొనియాడారు. గీతా స్పష్టమైన ఆలోచనలతో, ఉన్నత ప్రమాణాలతో ఐఎంఎఫ్ విశ్లేషణలను నడిపించారు. సంక్లిష్టమైన ఆర్థిక పరిస్థితుల్లో ఆమె పనితీరు అద్భుతమని జార్జివా అన్నారు.

కీలక రంగాల్లో.. : గీతా ఐఎంఎఫ్‌లో ఆర్థిక, ద్రవ్య విధానాలు, రుణాలు, అంతర్జాతీయ వాణిజ్యం వంటి కీలక రంగాల్లో విశ్లేషణాత్మక పనులను పర్యవేక్షించారు. ఆమె నాయకత్వంలో ఐఎంఎఫ్ అనేక సవాళ్లను విజయవంతంగా ఎదుర్కొంది. గీతా తన సేవలను గుర్తుచేసుకుంటూ, ఐఎంఎఫ్‌లో పనిచేయడం జీవితంలో ఒకసారి వచ్చే అవకాశం. తనని చీఫ్ ఎకనామిస్ట్‌గా నియమించిన క్రిస్టీన్ లగార్డ్‌కు, తన పనిని ప్రశంసించిన క్రిస్టలీనా జార్జివాకు కృతజ్ఞతలు తెలియజేశారు.

హార్వర్డ్‌కు తిరిగి రాక : గీతా గోపీనాథ్ ఇప్పుడు హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో ఆర్థిక శాస్త్ర ప్రొఫెసర్‌గా తిరిగి చేరనున్నారు. ఆమె నిర్ణయం ఐఎంఎఫ్‌లోని కొందరిని ఆశ్చర్యపరిచినప్పటికీ, ఇది ఆమె సొంత ఆలోచనతో తీసుకున్న నిర్ణయంగా కనిపిస్తోంది. హార్వర్డ్‌లో ఆమె అంతర్జాతీయ ఆర్థిక శాస్త్రం, మాక్రో ఎకనామిక్స్ రంగాల్లో పరిశోధనలను కొనసాగించనున్నారు. అలాగే, తదుపరి తరం ఆర్థికవేత్తలను తీర్చిదిద్దే బాధ్యతను కూడా స్వీకరించనున్నారు. అకాడమిక్స్‌లోనా మూలాలకు తిరిగి వెళ్లడం సంతోషంగా ఉందని, ప్రపంచ సవాళ్లను పరిష్కరించేందుకు పరిశోధనలు చేయడం, యువ ఆర్థికవేత్తలకు శిక్షణ ఇవ్వడం నా లక్ష్యమని గీతా అన్నారు.

ఐఎంఎఫ్‌లో మార్పులు : గీతా గోపీనాథ్ నిష్క్రమణతో ఐఎంఎఫ్‌లో కొత్త ఫస్ట్ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్‌ను నియమించే బాధ్యత క్రిస్టలీనా జార్జివాపై ఉంది. ఈ నియామకం కోసం అమెరికా ట్రెజరీ శాఖ సిఫారసు చేసే అభ్యర్థి కీలకం కానుంది. సాంప్రదాయకంగా, ఐఎంఎఫ్ మేనేజింగ్ డైరెక్టర్‌ను యూరోపియన్ దేశాలు ఎంచుకుంటాయి. అయితే ఫస్ట్ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్‌ను అమెరికా సిఫారసు చేస్తుంది. ప్రస్తుతం, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రపంచ ఆర్థిక వ్యవస్థను పునర్‌నిర్మించేందుకు, విదేశీ దిగుమతులపై అధిక సుంకాలు విధించేందుకు ప్రయత్నిస్తున్న నేపథ్యంలో ఈ నియామకం ఆసక్తికరంగా మారింది.

సిఫారసు చేసే అవకాశం : అమెరికా ట్రెజరీ శాఖ గీతా స్థానంలో కొత్త అభ్యర్థిని సిఫారసు చేసే అవకాశం ఉంది. ఈ సమయంలో హార్వర్డ్ విశ్వవిద్యాలయం కూడా ట్రంప్ పరిపాలన దృష్టిలో ఉంది. హార్వర్డ్‌లో పాలన, నియామకాలు, ప్రవేశ విధానాలను మార్చాలని ట్రంప్ డిమాండ్ చేసినప్పటికీ, విశ్వవిద్యాలయం ఆ డిమాండ్లను తిరస్కరించింది. ఈ నేపథ్యంలో గీతా హార్వర్డ్‌కు తిరిగి వెళ్లడం విశేషం.

# గ్లాండ్ ఫార్మా రేసులో బ్రూక్‌ఫీల్డ్ ఈక్విటీ

- ఫోసన్ నుంచి 51.8% వాటా కొనుగోలుకు సన్నాహాలు




దేశీయ ఫార్మా రంగంలో మరో భారీ డీల్‌కు రంగం సిద్ధమవుతోంది. హైదరాబాద్ కేంద్రంగా పనిచేసే గ్లాండ్ ఫార్మా యాజమాన్యం మళ్లీ చేతులు మారే సూచనలు కనిపిస్తున్నాయి.

ప్రతిబంధకంగా కంపెనీ షేరు ధర : దేశీయ ఫార్మా రంగంలో మరో భారీ డీల్‌కు రంగం సిద్ధమవుతోంది. హైదరాబాద్ కేంద్రంగా పనిచేసే గ్లాండ్ ఫార్మా యాజమాన్యం మళ్లీ చేతులు మారే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ కంపెనీ ఈక్విటీలో 51.8 శాతం వాటా ఉన్న చైనా కంపెనీ ఫోసన్ గ్రూప్ తన వాటాను అమ్మకానికి పెట్టినట్టు సమాచారం. ప్రైవేట్ ఈక్విటీ (పీఈ) సంస్థలు బ్రూక్‌ఫీల్డ్, ఈటీక్యూ ఈ వాటా కొనుగోలుకు ఆసక్తి చూపిస్తున్నట్టు తెలుస్తోంది. సీవీసీ క్యాపిటల్ పార్ట్‌నర్స్, వార్‌బర్గ్ పింకస్ అనే పీఈ సంస్థలు కూడా త్వరలో ఈ వాటా కొనుగోలుకు ముందుకు వస్తాయని భావిస్తున్నారు.

ఫోసన్ వాటా విలువ రూ.30,000 కోట్లు : గ్లాండ్ ఫార్మా షేరు సోమవారం బీఎసఈలో స్వల్పలాభంతో రూ.2,012.15 వద్ద క్లోజైంది. గత నెల రోజుల్లోనే కంపెనీ షేరు ధర 16 శాతం పెరిగింది. ఈ లెక్కన గ్లాండ్ ఫార్మా ఈక్విటీలో చైనా కంపెనీ ఫోసన్‌కు ఉన్న 51.8 శాతం వాటా విలువ దాదాపు రూ.30,000 కోట్ల వరకు ఉంటుంది. దీంతో పాటు మైనారిటీ వాటాదారుల నుంచి మరో 26 శాతం వాటాను ఓపెన్ ఆఫర్ ద్వారా కొనుగోలు చేయాలి. ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం చూస్తే ఇందుకు ఎంత లేదన్నా మరో రూ.25,800 కోట్ల వరకు ఖర్చవుతుంది. ఇంత భారీ మొత్తం పెట్టేందుకు ప్రైవేట్ ఈక్విటీ సంస్థలు వెనుకాడుతున్నట్లు సమాచారం. దీంతో ఈ అమ్మకం ఎంత వరకు ముందుకు కదులుతుందన్నది పెద్ద ప్రశ్నగా మిగిలింది. 1978లో ఏర్పాటు: గ్లాండ్ ఫార్మాను 1978లో పీవీఎన్ రాజు ఏర్పాటు చేశారు. కాంట్రాక్టు పద్ధతిలో ఇంజెక్టబుల్స్, కొత్త ఔషధాల అభివృద్ధి, తయారీ (సీడీఎంఓ)లో కంపెనీకి మంచి పట్టుంది. 2016లో చైనా కంపెనీ ఫోసన్ గ్రూప్..గ్లాండ్ ఫార్మా ఈక్విటీలో 86 శాతం వాటాను మరో పీఈ సంస్థ కేకేఆర్ నుంచి 126 కోట్ల డాలర్లకు కొనుగోలు చేసింది. గల్వాన్ సరిహద్దు ఘర్షణ తర్వాత కేంద్రం చైనా కంపెనీలపై పట్టు బిగిస్తోంది. అప్పటి నుంచి చైనా కంపెనీ ఓపెన్ మార్కెట్లో షేర్లు విక్రయించడం ద్వారా ప్రస్తుతం తన వాటాను 51.8 శాతానికి కుదించుకుంది. ఈ వాటాను కూడా ఏవైనా పీఈ సంస్థలకు విక్రయించి గ్లాండ్ ఫార్మా నుంచి పూర్తిగా తప్పుకోవాలని ఫోసన్ భావిస్తోంది.

# మోదీ హయాంలో మూతబడ్డ సంస్థలు 6.25 లక్షలపైనే..!

- ఎంఎస్ఎంఈలు, స్టార్టప్‌లకు కష్టంగా మారిన మనుగడ
- ప్రభుత్వ రంగ సంస్థలూ నష్టాల ఊబిలోకి..
- బలహీనపడుతున్న కీలక రంగాలు



లక్షలపైనే వ్యాపార, వాణిజ్య రంగాల్లో కేంద్ర ప్రభుత్వం తీరు.. కంపెనీల పాలిట శాపంలా పరిణమిస్తున్నది. పార్లమెంట్ సాక్షిగా మంత్రులు ప్రకటిస్తున్న గణాంకాలే ఇందుకు నిలువెత్తు సాక్ష్యం. ఏటా ఇన్ని వేల కంపెనీలు మూతబడ్డాయని, అన్ని వందల విదేశీ సంస్థలు దేశం విడిచి వెళ్లిపోయాయని చెప్తుండటం.. దేశాన్ని కొత్త పుంతలు తొక్కిస్తామంటూ గద్దెనెక్కిన మోదీ సర్కారు.. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్‌పరం చేయడం, ప్రైవేట్ రంగ కంపెనీలపై కఠిన వైఖరి ప్రదర్శించడమే పరమావధిగా పాలిస్తున్నది. ఫలితంగా దేశవ్యాప్తంగా లక్షలాది కంపెనీలు మూతబడుతున్నాయి. మేకిన్ ఇండియా అంటూ ఊదరగొడుతున్న పాలకపక్షం.. చివరకు తమవారిగా ముద్రపడ్డ కార్పొరేట్లకే పట్టం కడుతున్నది. అన్ని రంగాల్లోనూ వారికే అగ్రతాంబూలం ఇస్తున్నది. ప్రభుత్వం నుంచి సరైన చేయూత లేకపోవడంతో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థలు, స్టార్టప్‌ల మనుగడ కష్టంగా మారిపోతున్నది. ఏటా మార్కెట్‌కు దూరమవుతున్న కంపెనీల్లో ఇవే ఎక్కువగా ఉంటుండగా, వీటిలోని ఉద్యోగులు ఉపాధి కరువై రోడ్డున పడుతున్నారు. వ్యాపార, వాణిజ్య రంగాల్లో కేంద్ర ప్రభుత్వం తీరు.. కంపెనీల పాలిట శాపంలా పరిణమిస్తున్నది. పార్లమెంట్ సాక్షిగా మంత్రులు ప్రకటిస్తున్న గణాంకాలే ఇందుకు నిలువెత్తు సాక్ష్యం. ఏటా ఇన్ని వేల కంపెనీలు మూతబడ్డాయని, అన్ని వందల విదేశీ సంస్థలు దేశం విడిచి వెళ్లిపోయాయని చెప్తుండటం.. భారతీయ పారిశ్రామిక రంగంలో నెలకొన్న విపత్కర పరిస్థితులకు అద్దం పడుతున్నది మరి. 2020 జూలై 1 నుంచి ఈ ఏడాది జూన్ 30 వరకు గడిచిన ఐదేండ్లలో దేశవ్యాప్తంగా 75,082 సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థ (ఎంఎస్ఎంఈ)లు మూతబడినట్టు ఆ శాఖ సహాయ మంత్రి శోభా కరంద్లాజే పార్లమెంట్‌లో చెప్పారు. దీనివల్ల లక్షలాది మంది నిరుద్యోగుల య్యారన్నదీ అంతే నిజం.

కష్టాల్లో సార్టప్‌లు : కొత్త లక్ష్యాలతో, సరికొత్త ఆలోచనలతో వచ్చే స్టార్టప్‌లకూ తగిన సహకారం దక్కడం లేదు. నిజానికి ఈ స్టార్టప్‌లు నిలదొక్కుకునేది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అండతోనే. అప్పుడే వారి ఆవిష్కరణలు వెలుగులోకి వచ్చేది. కానీ 2023లో 15,921, 2024లో 12,717 స్టార్టప్‌లు మూతబడ్డాయి. వీటిలో కొన్ని దివాలా తీస్తే.. మరికొన్ని సరైన వ్యాపారంలేక చతికిలపడ్డాయి. వాస్తవానికి అంతకుముందు మూడేండ్లలోనూ స్టార్టప్‌లు షట్‌డౌన్ అయ్యాయి. అయితే 20192022 మధ్య వాటి సంఖ్య 2,300గానే ఉన్నది. కానీ 20232024లో 12 రెట్లు పెరిగిపోయింది. అంతేగాక గత ఏడాది కొత్త స్టార్టప్‌లు 5,264 మాత్రమే. అంతకుముందు ఏడాది 9,600గా ఉండటం గమనార్హం. ఇలా ఏటేటా వచ్చే కొత్త స్టార్టప్‌లు రావడం లేదు.. ఉన్న స్టార్టప్‌లు నిలదొక్కుకోవడమూ లేదు. మొత్తానికి ఔత్సాహిక వ్యాపార, పారిశ్రామికవేత్తల కలలు కల్లలే అవుతున్నాయి. ఇందుకు కారణం వ్యవస్థీకృత లోపాలేనన్న విమర్శలు అంతటా పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఈ దిశగా ఇకనైనా ఆలోచిస్తే.. రేపటి తరాల్లో కొంతైనా ఉత్సాహం ఉంటుందంటున్నారు.

పీఎస్‌యూలకు తిప్పలు : మోదీ హయాంలో ప్రభుత్వ రంగ సంస్థల కార్యకలాపాలు పరిమితమైపోయాయి. అధికారంలోకి వచ్చిన దగ్గర్నుంచే ప్రైవేటీకరణపై బీజేపీ సర్కారు దృష్టి పెట్టింది. ఈ క్రమంలోనే 201415లో ప్రభుత్వ రంగ సంస్థల మూలధన వ్యయం రూ.1.29 లక్షల కోట్లుగానే ఉన్నది. 201314లో రూ.1.69 లక్షల కోట్లు. ఏడాదిలో 23.5 శాతం క్షీణించింది. ఇక 2014లో 27గా ఉన్న ప్రభుత్వ రంగ బ్యాంకుల సంఖ్య.. ప్రస్తుతం 12కు తగ్గింది. చాలా బ్యాంకులు ఇతర బ్యాంకుల్లో విలీనమైపోయాయి. ఐడీబీఐ వంటి మరికొన్నింటిలో వాటాల విక్రయానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇదిలావుంటే సర్కారీ విమానయాన సంస్థ ఎయిర్ ఇండియా.. టాటాల వశమైంది. అదానీ గ్రూప్‌లో ఎల్ఐసీ పెట్టుబడులపై ఏ స్థాయి రగడ జరిగిందో తెలిసిందే. గత 11 ఏండ్లలో ప్రభుత్వ రంగ సంస్థల్లో వాటాల ఉపసంహరణల ద్వారా రూ.5 లక్షల కోట్లదాకా నిధులను సమీకరించింది. మిగిలిన ప్రభుత్వ సంస్థల నుంచి, చివరకు రిజర్వ్ బ్యాంక్ నుంచీ డివిడెండ్ల రూపంలో బాగానే రాబట్టింది. మొత్తానికి కంపెనీలపట్ల సర్కారు వైఖరిపై విమర్శలు గట్టిగానే వస్తున్నా.. పాలకపక్షం ఒంటెత్తు పోకడ మాత్రం ఆగడం లేదు.

గడిచిన 11 ఏండ్లుగా ప్రధాని మోదీ హయాంలో దేశంలో మూతబడ్డ సంస్థలు 6.25 లక్షలపైనే. 201718 ఆర్థిక సంవత్సరంలో రికార్డు స్థాయిలో ఆగిపోయిన 2,36,262 సంస్థలు. షట్‌డౌన్ అయిన కంపెనీల్లో వ్యవసాయ, ఆర్థిక, విద్య, వైద్య ఆరోగ్య రంగాలకు చెందినవే ఎక్కువ. కనుమరుగైన 15 ప్రభుత్వ రంగ బ్యాంకులు. 27 నుంచి 12కు పడిపోయిన వైనం. టాటాల చేతికి ఎయిర్ ఇండియా విమానయాన సంస్థ. అమ్మకానికి ఐడీబీఐ బ్యాంక్ వాటా. స్టాక్ మార్కెట్లలోకి ఎల్ఐసీ. 2014 నుంచి 179 కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో పెట్టుబడులను ఉపసంహరించుకున్న మోదీ సర్కారు. 2014 నుంచి 2021 వరకు భారత్‌కు గుడ్‌బై చెప్పిన 2,783 విదేశీ కంపెనీలు. 2017 నుంచి దేశీయ మార్కెట్‌కు దూరమైన ఫోర్డ్, జనరల్ మోటర్స్, హ్యార్లీడేవిడ్సన్, మ్యాన్, యూఎంఅండ్‌లోహియా. మూతబడిన ఆటో కంపెనీలతో ఉద్యోగాలు కోల్పోయినవారు 64వేలపైనే. 202425లో మూతబడిన 35,567 ఎంఎస్ఎంఈలు. రెండేండ్లలో 28వేలకుపైగా స్టార్టప్‌లు స్టాప్.

# అదానీ కోసం డబుల్ ఇంజిన్ సర్కార్లు..

- విద్యుత్తు కాంట్రాక్టుల్లో అదానీ
- కంపెనీలకు అనుచిత లబ్ధి
- బీజేపీ పాలిత మహారాష్ట్ర, రాజస్థాన్ ప్రభుత్వాల నిర్వాకం




కంపెనీలకు అనుచిత లబ్ధి ప్రముఖ వ్యాపారవేత్త గౌతమ్ అదానీ గ్రూప్ కంపెనీల ప్రయోజనాల కోసం ప్రధాని మోదీ ఉవ్విళ్లూరుతారని విపక్షాలు మండిపడుతూ ఉంటాయి. ప్రతిపక్ష నేతల ఆరోపణలను నిజం చేస్తూ అదానీ కంపెనీలకు లబ్ధి చేకూర్చేలా కేంద్రంలోని ఎన్డీయే సర్కారు పలు నిర్ణయాలు తీసుకోవడం ఇప్పటికే వివాదాస్పదమయ్యింది. ప్రముఖ వ్యాపారవేత్త గౌతమ్ అదానీ గ్రూప్ కంపెనీల ప్రయోజనాల కోసం ప్రధాని మోదీ ఉవ్విళ్లూరుతారని విపక్షాలు మండిపడుతూ ఉంటాయి. ప్రతిపక్ష నేతల ఆరోపణలను నిజం చేస్తూ అదానీ కంపెనీలకు లబ్ధి చేకూర్చేలా కేంద్రంలోని ఎన్డీయే సర్కారు పలు నిర్ణయాలు తీసుకోవడం ఇప్పటికే వివాదాస్పదమయ్యింది. తాజాగా రాష్ట్రాల్లోని బీజేపీ డబుల్ ఇంజిన్ సర్కార్లు కూడా అదానీకి ప్రయోజనం చేకూర్చడానికి శాయశక్తులా ప్రయత్నిస్తుండటం, దాని కోసం ఏకంగా టెండర్ల నిబంధనల్లోనే మార్పుచేర్పులు చేయడం సంచలనంగా మారింది. ఈ మేరకు 'ది రిపోర్టర్స్ కలెక్టివ్' ఓ సంచలనాత్మక కథనంలో వెల్లడిరచింది.

అసలేం జరిగింది..? : బీజేపీ అధికారంలో ఉన్న మహారాష్ట్ర, రాజస్థాన్ విద్యుత్తు అవసరాల కోసం ఇటీవల టెండర్ నోటిఫికేషన్లు జారీ అయ్యాయి. 25 సంవత్సరాలకు గానూ రాష్ట్ర విద్యుత్తు సరఫరా కోసం విద్యుత్తు ఉత్పత్తి కంపెనీలు బిడ్లు దాఖలు చేయాల్సిందిగా ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అయితే, సోలార్ విద్యుత్తుతో పాటు థర్మల్ విద్యుత్తును కూడా ఉత్పత్తి చేసే కంపెనీలే ఈ బిడ్డింగ్‌లో పాల్గొనాలంటూ రెండు ప్రభుత్వాలు కొత్త నిబంధనలు తీసుకొచ్చాయి. దీంతో సోలార్ రంగంలో పెట్టుబడులు పెట్టిన కొత్త కంపెనీలు, ఏండ్ల నుంచి థర్మల్ రంగానికే పరిమితమైన పాత కంపెనీలు ఈ బిడ్డింగ్‌లో పాల్గొనడానికి వీలు లేకుండా పోయింది. అటు సోలార్, ఇటు థర్మల్ విద్యుత్తును ఉత్పత్తి చేసే అదానీ గ్రూప్ వంటి అతి తక్కువ కంపెనీలే ఈ బిడ్డింగ్‌లో పాల్గొనే అర్హతను సంపాదించాయి. బిడ్డింగ్ ప్రక్రియలో చివరకు అదానీ కంపెనీ మాత్రమే మిగిలింది. దీంతో మహారాష్ట్రకు 6,600 మెగావాట్లు (5,000 మెగావాట్లు సోలార్ విద్యుత్తు, 1,600 మెగావాట్ల థర్మల్ విద్యుత్తు) సంబంధించిన కాంట్రాక్ట్‌ను అదానీ కంపెనీ గెలుచుకొన్నది. ఇక రాజస్థాన్‌కు అవసరమైన 11,200 మెగావాట్ల (8,000 మెగావాట్లు సోలార్ విద్యుత్తు, 3,200 మెగావాట్లు థర్మల్ విద్యుత్తు) ప్రాజెక్టులో అదానీ గ్రూప్ కంపెనీ ముందంజలో నిలిచింది.

విమర్శల జడివాన : అదానీ గ్రూప్ కంపెనీకి లబ్ధి చేకూర్చడానికే బీజేపీ రాష్ట్ర ప్రభుత్వాలు నిబంధనలను మార్చాయని హక్కుల కార్యకర్తలు మండిపడుతున్నారు. 2014 బొగ్గు కుంభకోణం కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునకు విరుద్ధంగా రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవర్తించాయని ధ్వజమెత్తుతున్నారు. విద్యుత్తు ఉత్పత్తి, సరఫరాలో గుత్తాధిపత్యం కారణంగా కరెంటు ఛార్జీలు పెరిగే ప్రమాదమున్నదని విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇది అంతిమంగా వినియోగదారులపై అదనపు భారంగా మారుతుందని విరుచుకుపడుతున్నారు.

# డీఏపీ ఎరువుల లభ్యతపై రాజ్యసభలో కేంద్ర మంత్రి కీలక ప్రకటన..!




దేశీయ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని ఏప్రిల్‌జూన్ త్రైమాసికంలో భారతదేశం 9.74 లక్షల టన్నుల డైఅమ్మోనియం ఫాస్ఫేట్ ని దిగుమతి చేసుకుందని కేంద్ర ప్రభుత్వం వెల్లడిరచింది. ప్రస్తుత సంవత్సరానికి డీఏపీ దిగుమతికి గణాంకాలను రసాయనాలు, ఎరువుల శాఖ సహాయ మంత్రి అనుప్రియ పటేల్ రాజ్యసభలో వెల్లడిరచారు. భారతదేశం ఏప్రిల్‌లో 2.89 లక్షల టన్నులు, మేలో 2.36 లక్షల టన్నులు, జూన్‌లో 4.49 లక్షల టన్నులు దిగుమతి చేసుకుందని చెప్పారు. 202425 ఆర్థిక సంవత్సరంలో 45.69 లక్షల టన్నులు, 202324 ఆర్థిక సంవత్సరంలో 55.67 లక్షల టన్నులు, 202223 ఆర్థిక సంవత్సరంలో 65.83 లక్షల టన్నులు, 202122 ఆర్థిక సంవత్సరంలో 54.62 లక్షల టన్నులు, 202021 ఆర్థిక సంవత్సరంలో 48.82 లక్షల టన్నులు దిగుమతి చేసుకుందని వివరించారు. యూరియాను 202425లో 56.47 లక్షల టన్నులు, 202324లో 70.42 లక్షల టన్నులు, 202223లో 75.80 లక్షల టన్నులు, 202122లో 91.36 లక్షల టన్నులు, 20202లో 98.28 లక్షల టన్నులు దిగుమతి చేసుకున్నట్లు వివరించింది. ఖరీఫ్ నేపథ్యంలో రైతుల అవసరాలను తీర్చేందుకు అవసరమైన ఎరువులు ఉన్నాయని తెలిపారు. ఖరీఫ్ సీజన్‌లో రసాయన ఎరువుల అవసరం గతేడాది కంటే ఎక్కువగా ఉందన్నారు. రుతుపవనాలతో పాటు సాగు విస్తీర్ణం పెరిగింది. ఏప్రిల్ 2010 నుంచి కేంద్రం ఫాస్ఫేటిక్, పొటాసిక్ ఎరువుల కోసం పోషక ఆధారిత సబ్సిడీ విధానాన్ని అమలు చేసింది. ఎరువుల డిమాండ్, ఉత్పత్తి మధ్య అంతరాన్ని దిగుమతుల ద్వారా తీరుస్తామని కేంద్రమంత్రి అనుప్రియ పటేల్ చెప్పారు. భౌగోళిక రాజకీయ కారణంగా సరఫరాలో గొలుసులో ఎదురైన అంతరాయాల ప్రభావాన్ని తగ్గించేందుకు.. ఎరువుల కంపెనీలు నిరంతరాయంగా సరఫరాను చేసేలా డీఏపీ ఉత్పత్తి చేసే దేశాలతో దీర్ఘకాలిక ఒప్పందాలను కుదుర్చుకున్నాయి.

# ట్రంప్ టారిఫ్‌లకు స్మార్ట్ ట్రిక్



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన ప్రతీకార సుంకాలను అధిగమించేందుకు అక్కడి కంపెనీలు తెలివిగా వ్యవహరిస్తున్నాయి. అగ్రరాజ్య విమానయాన సంస్థ డెల్టా ఎయిర్‌లైన్స్.. ఫ్రాన్స్‌లో తయారైన తమ ఎయిర్‌బస్ విమానాల నుంచి ఇంజిన్లను విడదీసి స్వదేశానికి తెచ్చుకుంటున్నది. అలా మిగతా విడిభాగాలనూ దిగుమతి చేసుకుంటున్నది. దీంతో 10 శాతం సుంకాలు తగ్గుతున్నాయి. దీన్నే టారిఫ్ ఇంజినీరింగ్ అంటారు. ఇది లీగల్. నిబంధనలకు లోబడే ఈ ప్రక్రియ సాగుతుండటంతో సుంకాల నుంచి ఉపశమనం లభిస్తున్నది. నిజానికి ఇది ఇప్పటిది కాదు. 1881లోనే దీన్ని ప్రయోగించి కార్పొరేట్లు లబ్ధి పొందారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్: బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక




# ప్రీక్వార్టర్స్‌లో ప్రణయ్

చైనా ఓపెన్ తొలి రౌండ్‌లో హెచ్‌ఎస ప్రణయ్ అదరగొట్టాడు. మంగళవారం జరిగిన తొలి రౌండ్ మ్యాచ్‌లో తను ఏకంగా ఐదు మ్యాచ్ పాయింట్లను కాచుకుని కోకి వటనబే (జపాన్)పై 821, 2116, 23 21 తేడాతో గెలిచాడు. తొలి గేమ్‌లో ఏ దశలోనూ పోటీ ఇవ్వలేకపోయిన ప్రణయ్.. రెండో గేమ్‌లో మాత్రం జోరు చూపి నిలిచాడు. ఇక నిర్ణాయక గేమ్‌లో 211తో వెనుకబడినా పుంజుకుని వరుసగా ఐదు పాయింట్లు సాధించాడు. అలాగే 1520తో ఓటమి ఖాయమనిపించినా.. ప్రత్యర్థి ఐదు మ్యాచ్ పాయింట్లను వమ్ము చేసి 2120తో లీడ్‌లోకి వచ్చి పట్టు కోల్పోలేదు. మరోవైపు లక్ష్యసేన్ 2114, 2224, 1121 తేడాతో లి షి ఫెంగ్ (చైనా) చేతిలో తొలి రౌండ్‌లోనే ఓడాడు. మహిళల సింగిల్స్‌లో అనుపమ ఉపాధ్యాయ్, మిక్స్‌డ్ డబుల్స్‌లో సూర్యప్రముతేష్, రోహన్ కపూర్‌రుత్విక జోడీలకు ఓటమి ఎదురైంది.



# తొలి గేమ్‌లో హంపి దివ్యకు డ్రా

మహిళల చెస్ వరల్డ్‌కప్ సెమీస్‌లో భారత జీఎం కోనేరు హంపి, ఐఎం దివ్య దేశ్‌ముఖ్ తమ తొలి గేమ్‌లను డ్రాగా ముగించారు. చైనా గ్రాండ్ మాస్టర్ లి టింగ్జీతో మంగళవారం జరిగిన సెమీస్ మొదటి క్లాసిక్ గేమ్‌లో నల్లపావులతో ఆడిన హంపి సులువుగా గేమ్‌ను డ్రా చేసుకుంది. ఓపెనింగ్‌లోనే ప్రత్యర్థికి కోనేరు రఇలక్ ఇచ్చింది. దీంతో ఏం చేయాలో అర్థం కాని టింగ్జీ తన బలగాలను సరిగా నడిపించలేక పోయింది. మిడిల్ గేమ్‌లో ఇద్దరూ క్వీన్‌లను కోల్పోయినా.. హంపి ఎక్కడా ఒత్తిడికి గురికాలేదు. మరో సెమీసలో చైనా జీఎం టోన్ జోంగ్‌యితో దివ్య పాయింట్ పంచుకొంది. బుధవారం కీలక రెండో క్లాసిక్ గేమ్ జరగనుంది.

# రాణించాల్సిందే..! టీమిండియా గెలవాల్సిందే

- తీవ్ర ఒత్తిడిలో వెంటాడుతున్న గాయాలు
- పేసర్ ఆకాశ్ అవుట్
- జోష్‌లో ఇంగ్లండ్




ఎనిమిది రోజుల సుదీర్ఘ విరామం తర్వాత భారత్‌ఇంగ్లండ్ జట్లు మరోసారి ఐదు టెస్టుల సిరీసలో తలపడబోతున్నాయి. అయితే లార్డ్స్‌లో విజయం అంచుల వరకూ వచ్చి ఓడిన నిరాశతో పాటు తాజాగా ఆటగాళ్ల గాయాలు భారత జట్టును వేధిస్తున్నాయి. ఇలాంటి స్థితిలో బుధవారం నుంచి ఇంగ్లండ్‌తో జరిగే నాలుగో టెస్టు బరిలోకి దిగనుంది. ఇక ఈ మ్యాచ్ ఆతిథ్య జట్టుకన్నా గిల్ సేనకే అత్యంత కీలకం. ఎందుకంటే ఇప్పటికే 12తో వెనుకబడిన టీమిండియాకు ఈ సిరీస్‌పై ఆశలు నిలవాలంటే మాంచెస్టర్‌లో ప్రత్యర్థిని మట్టి కరిపించాల్సిందే. లేకుంటే చివరి టెస్టు నామమాత్రంగా మారుతుంది. మరోవైపు ఓల్డ్ ట్రాఫోర్ట్‌లో భారత జట్టుకు ఒక్క విజయం కూడా లేకపోవడం ఆందోళన కలిగించే విషయం. ఇక్కడ 9 మ్యాచ్‌లు ఆడితే నాలుగింట్లో ఓడి, ఐదింటిని డ్రా చేసుకుంది. 2014లో ఆడిన చివరి మ్యాచ్‌లోనైతే ఇన్నింగ్స్ 54 రన్స్ తేడాతో చిత్తుగా ఓడిరది. అంతేకాదు.. 1990లో సచిన్ శతకం తర్వాత మరే భారత బ్యాటర్ కూడా ఇక్కడ మూడంకెల స్కోరు సాధించలేకపోయాడు. కానీ రెండో టెస్టు జరిగిన ఎడ్జ్‌బాస్టన్‌లో భారత్ తొలిసారిగా అద్భుత విజయం సాధించింది. అదే స్ఫూర్తితో నాలుగో టెస్టును చిరస్మరణీయం చేసుకోవాలనుకుంటోంది. అటు సిరీసలో పైచేయి సాధించిన ఇంగ్లండ్ రెట్టించిన ఉత్సాహంతో ఉంది. ఆటగాళ్లంతా ఫామ్‌లో ఉండడంతో పాటు ఓల్డ్ ట్రాఫోర్ట్‌లో ఆడిన చివరి పది టెస్టుల్లో ఇంగ్లండ్ ఒక్కసారే ఓడడం గమనార్హం.

**జట్టు కూర్పే సమస్య.. :** టెస్టు బరిలోకి దిగడానికి ముందు తుది జట్టు కూర్పుపై టీమ్ మేనేజ్‌మెంట్ తర్జనభర్జన పడుతోంది. లార్డ్స్ టెస్టులో ఆడిన నితీశ్ కుమార్ గాయాల కారణంగా సిరీసకు దూరం కాగా, పేసర్ ఆకాశ్ దీప్ ఈ టెస్టుకు దూరమయ్యాడు. పేసర్ అర్షదీపది కూడా అదే పరిస్థితి. దీంతో సిరీసలో కచ్చితంగా గెలవాల్సిన ఈ మ్యాచ్‌లో బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లోనూ మార్పులు తప్పవు. అయితే స్టార్ పేసర్ బుమ్రా బరిలోకి దిగుతుండడం.. అలాగే రిషభ్ పంత్ కీపింగ్ కూడా చేస్తాడని కెప్టెన్ గిల్ చెప్పడం అతి పెద్ద రిలీఫగా భావించవచ్చు. ఇక ఆకాశ్ స్థానంలో ప్రసిద్ధ్ క్రిష్ణ, అన్షుల్ కాంబోజ్ మధ్య పోటీ ఉంది. ప్రసిద్ధ్‌కు ఇప్పటికే రెండుసార్లు అవకాశం ఇచ్చినా సద్వినియోగం చేసుకోలేదు కాబట్టి అన్షుల్ వైపే మొగ్గుచూపవచ్చు. ఇక నితీశ్ స్థానంలో స్పెషలిస్ట్ బ్యాటర్‌గా సాయి సుదర్శన్‌ను ఆడిరచే అవకాశం లేకపోలేదు. వరుసగా మూడు టెస్టుల్లో విఫలమైన కరుణ్ నాయర్‌పై వేటు తప్పదని అంతా భావించినా.. కెప్టెన్ గిల్ మాత్రం అతడికి మద్దతుగా నిలిచాడు. దీంతో కరుణ్‌కు మరో చాన్స్ దక్కినట్టే. ఒకవేళ పిచ్ సీమర్లకు ఎక్కువగా అనుకూలించినట్టయితే స్పిన్నర్ సుందర్‌ను తప్పించి శార్దూల్‌ను ఆడిరచాలనుకుంటున్నారు.

**ఆత్మవిశ్వాసంతో ఆతిథ్య ఇంగ్లండ్ :** ఇంగ్లండ్ జట్టు మాత్రం నాలుగో టెస్టు కోసం ఇప్పటికే తమ ఆటగాళ్లను ప్రకటించింది. స్పిన్నర్ షోయబ్ బషీర్ గాయంతో దూరం కాగా అతడి స్థానంలో లియామ్ డాసన్ ఎనిమిదేళ్ల తర్వాత టెస్టుల్లో చోటు దక్కించుకున్నాడు. ఈ లెఫ్టామ్ స్పిన్నర్ బ్యాటింగ్‌లోనూ రాణించగలగడం జట్టుకు అదనపు బలం కానుంది. టాపార్డర్‌లో క్రాలే, డకెట్, పోప్‌తో పాటు మిడిలార్డర్‌లో రూట్, బ్రూక్, స్టోక్స్‌తో బ్యాటింగ్ బలంగా కనిపిస్తోంది. పేసర్ ఆర్చర్ లార్డ్స్ టెస్టులో భారత్‌ను ఇబ్బందిపెట్టాడు. 21తో ఆధిపత్యంలో ఉన్న ఇంగ్లండ్ ఎలాంటి అలక్ష్యానికి తావీయకుండా ఇక్కడే సిరీస్ పట్టేయాలనుకుంటోంది.

**తుది జట్లు**

భారత్ (అంచనా): జైస్వాల్, రాహుల్, సాయి సుదర్శన్, గిల్ (కెప్టెన్), పంత్, కరుణ్ నాయర్, జడేజా, సుందర్/శార్దూల్, బుమ్రా, ప్రసిద్ధ్/అన్షుల్, సిరాజ్. ఇంగ్లండ్: క్రాలే, డకెట్, పోప్, రూట్, బ్రూక్, స్టోక్స్ (కెప్టెన్), స్మిత్, వోక్స్, డాసన్, కార్స్, ఆర్చర్.

**పిచ్, వాతావరణం :** మాంచెస్టర్ పిచ్ సహజంగానే పేసర్లకు అనుకూలిస్తుంటుంది. చక్కటి బౌన్స్‌తో బ్యాటర్లను ఇబ్బందిపెడుతుంటారు. వాతావరణ పరిస్థితిని బట్టి కూడా టాస్ గెలిచిన జట్టు ఫీల్డింగ్ ఎంచుకునే అవకాశం ఉంది. అలాగే టెస్టు జరిగే ఐదు రోజులు చిరు జల్లులకు ఆస్కారం ఉంది. తొలి రెండు రోజులు మ్యాచ్‌కు అంతరాయం కలిగించవచ్చు.

**90 సెకన్లు ఆలస్యంగానా..? ఇంగ్లండ్ క్రీడాస్ఫూర్తిని ప్రశ్నించిన గిల్ :** లార్డ్స్ టెస్ట్‌లో ఇంగ్లండ్ జట్టు క్రీడాస్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరించిందని భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఆరోపించాడు. ఇంగ్లిష్ ఓపెనర్లు ఉద్దేశపూర్వకంగానే 90 సెకన్లు ఆలస్యంగా క్రీజులోకి వచ్చారని అన్నాడు. '10 కాదు.. 20 కాదు.. ఏకంగా 90 సెకన్లు ఆలస్యంగా వచ్చారు. మేం ఆ పరిస్థితుల్లో ఉండి ఉంటే.. అలాగే ఆలోచించే వాళ్లమేమో. కానీ, దేనికైనా ఓ పద్ధతి ఉంటుంద'ని గిల్ అన్నాడు.

**చెత్త రికార్డుకు చేరువలో.. :** మాంచెస్టర్‌లో కచిత్చంగా గెలిచి తీరాల్సిన ఒత్తిడితో పాటు ఇక్కడ మరో 'రికార్డు' కూడా భారత జట్టును వణికిస్తోంది. స్థానిక ఓల్డ్ ట్రాఫోర్ట్ మైదానంలో భారత్ ఆడిన 9 మ్యాచ్‌ల్లో ఒక్కసారి కూడా గెలువలేదు. నాలుగింట్లో ఓడి, ఐదింటిని డ్రా చేసుకుంది. 2014లో ఆడిన చివరి మ్యాచ్‌లోనైతే ఇన్నింగ్స్ 54 రన్స్ తేడాతో చిత్తుగా ఓడిరది. ఒకవేళ ఈ టెస్టులోనూ ఓడితే భారత్ ఖాతాలో ఏ జట్టూ కోరుకోని రికార్డు చేరనుంది. టెస్టు చరిత్రలో ఒకే వేదికపై వరుసగా పది మ్యాచ్‌ల్లోనూ గెలుపు రుచి చూడని జట్టుగా నిలువనుంది. ప్రస్తుతం భారత్‌తో పాటు ఆస్ట్రేలియా (కరాచీ వేదికపై), శ్రీలంక (లార్డ్స్‌లో) కూడా వరుసగా తొమ్మిది టెస్టుల్లో గెలుపు లేకుండా సమంగా ఉన్నాయి.

# సూర్య కూడా ఇలా చేస్తే ఎలా?



పర భాషా సినిమాలను తెలుగులోకి అనువాదం చేస్తూ ఒరిజినల్ టైటిళ్లను అలాగే పెట్టేయడం పట్ల తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. అసలు మనకు అర్థం కాని పదాలను అలాగే తెచ్చి తెలుగు వెర్షన్లకూ పెట్టేస్తుండడం విడ్డూరం. ఈ మధ్య మోహన్ లాల్ సినిమా 'తుడరుమ్'ను అదే పేరుతో తెలుగులోనూ రిలీజ్ చేశారు. ఇది మన ప్రేక్షకులకు ఆగ్రహం తెప్పించింది. సినిమాకు బ్లాక్ బస్టర్ టాక్ వచ్చినా.. తెలుగులో ఆదరణ దక్కించుకోలేకపోయింది. అంతకుముందు రజినీకాంత్ సినిమాకు 'వేట్టయాన్' అని పెట్టి వదిలేశారు. అది పెద్ద మైనస్ అయింది. ఇలాంటి టైటిళ్లు పెట్టడం వల్ల నష్టమేంటో స్పష్టంగా అర్థమవుతున్నా మేకర్స్ మారట్లేదు. ఐతే తెలుగు వారికి ఎంతో ఇష్టుడు.. ఇక్కడి వాళ్ల మీద ఎంతో ప్రేమ, గౌరవ భావం చూపించే తమిళ స్టార్ సూర్య సైతం ఇదే బాటలో నడుస్తుండడమే ఆశ్చర్యం కలిగించే విషయం. గత ఏడాది 'కంగువ' అనే సినిమాతో పలకరించాడు సూర్య. ఆ పేరేంటో మన వాళ్లకు అంతుబట్టలేదు. సినిమాలో విషయం లేకపోవడం సంగతి అటుంచితే.. అలాంటి టైటిల్ పెట్టి తెలుగులో రిలీజ్ చేయడం కరెక్ట్ కాదన్న అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఇప్పుడు సూర్య తన కొత్త చిత్రానికి 'కరుప్పు' అని పేరు పెట్టుకున్నాడు. ఆర్జే బాలాజి డైరెక్ట్ చేస్తున్న చిత్రమిది. తమిళంలో 'కరుప్పు' అంటే 'నలుపు' అని అర్థం. కానీ సినిమాలో హీరో పేరు కరుప్పుస్వామి అట. అందుకని దాన్ని షార్ట్ చేసి 'కరుప్పు' అనే పేరు ఖరారు చేశారు. కానీ ఇది హీరో పేరు అయినా సరే.. తెలుగులోనూ అదే టైటిల్ పెట్టి రిలీజ్ చేయడం అన్నది సరైన నిర్ణయమేనా అన్న ప్రశ్న తలెత్తుతోంది. ఈ టైటిల్, పోస్టర్ చూడగానే తమిళ వాసనలు గుప్పుమన్నాయి.

# శ్రీలీలకు మళ్ళీ చుక్కెదురు

అవకాశాలకు లోటు లేదు కానీ మోస్ట్ డిమాండిరగ్ హీరోయిన్ శ్రీలీలకు బ్లాక్ బస్టర్ మాత్రం అందని ద్రాక్షగా మారిపోయింది. గత నాలుగేళ్లలో ధమాకా, భగవంత్ కేసరి మినహాయించి మిగిలినవన్నీ బాక్సాఫీస్ దగ్గర నష్టాలు తెచ్చినవే. స్కంద, ఆదికేశవ, ఎక్స్ ట్రాడినరి మ్యాన్, రాబిన్ హుడ్ ఒకదాన్ని మించి మరొకటి డిజాస్టర్ కొట్టినవి. గుంటూరు కారం ఏదో మహేష్ ఇమేజ్ వల్ల కమర్షియల్ గా ఓకే అనిపించుకుంది కానీ కంటెంట్ పరంగా అభిమానులు దాన్ని బెస్ట్ మూవీగా పరిగణించరు. శ్రీలీలకు దాని వల్ల కలిగిన ప్రధాన ప్రయోజనం కుర్చీ మడతపెట్టి పాటలో అదిరిపోయే స్టెప్పులతో మాస్‌కు దగ్గర కావడం.తాజాగా జూనియర్ కూడా ఈ లిస్టులో చేరిపోయినట్టే. మొదటి మూడు రోజులు కొంచెం హడావిడి చేసినా తర్వాత నెమ్మదించింది. తెలుగు వెర్షన్ కోసం హీరో కిరిటీ చాలా ప్రమోషన్లు చేసుకున్నాడు. రివ్యూలలో కుర్రాడికి మంచి మార్కులు పడ్డాయి. డాన్సుల గురించి సోషల్ మీడియాలో మాట్లాడుకున్నారు. కానీ నటన, కంటెంట్ సెలక్షన్ మాత్రం ఇంకా చాలా ఇంప్రూవ్ కావాలి. కన్నడలో జూనియర్ కొంచెం పర్వాలేదనిపించుకున్నా మొన్న రిలీజైన యువరాజ్ కుమార్ ఎక్కా దెబ్బకి బాగా డౌన్ అయిపోయింది. ఇక 24 నుంచి హరిహర వీరమల్లు వీరంగం ఉంటుంది కాబట్టి జూనియర్ సెలవు తీసుకోవడం తప్ప వేరే ఆప్షన్ లేదు. శ్రీలీలకు పాత్ర పరంగా ప్రాధాన్యం దక్కకపోవడం మరో లోటని చెప్పాలి. ముఖ్యంగా వైరల్ వయ్యారి పాటలో డాన్స్ సంగతి పక్కనపెడితే కిరిటీతో కెమిస్ట్రీ కాస్త ఎక్కువయ్యిందంటూ ట్విట్టర్ లో విసుర్లు కనిపించాయి. ఇప్పుడు శ్రీలీల నుంచి వస్తున్న తర్వాతి సినిమా మాస్ జాతర. రవితేజ హిట్ సెంటిమెంట్ మరోసారి వర్కౌట్ అవుతుందేమో చూడాలి.



# విడాకుల బాటలో హన్సిక?

ఫిలిం సెలబ్రెటీల విడాకులు ఈ మధ్య మామూలు వార్తలైపోయాయి. పెళ్లయిన కొన్నేళ్లకే సెలబ్రెటీ జంటలు విడిపోతున్న విషయం తెలిసి ఫ్యాన్స్ ఫీలవుతున్నారు కానీ.. తర్వాత ఇది మామూలే కదా అని సర్దుకుపోతున్నారు. గత కొన్నేళ్లలో వివిధ ఇండస్ట్రీలకు చెందిన పదుల సంఖ్యలో జంటలు విడిపోయాయి.



ఇప్పుడు ఒకప్పటి స్టార్ హీరోయిన్ హన్సిక విడాకుల గురించి వార్తలు మొదలయ్యాయి. ఆమె సోహైల్ కటూరియా అనే తన స్నేహితుడిని పెళ్లి చేసుకుని మూడేళ్లు కూడా కాలేదు. చాలా గ్రాండ్‌గా పెళ్లి చేసుకోవడమే కాదు.. ఆ తతంగాన్నంతా డాక్యుమెంటరీగా చిత్రీకరించి ఒక ఓటీటీ సంస్థకు ఇచ్చింది ఈ జంట. ఐతే రెండేళ్లకే వీళ్లిద్దరి మధ్య విభేదాలు వచ్చాయని.. కొన్ని నెలలుగా హన్సిక భర్తకు దూరంగా.. తల్లితో కలిసి విడిగా ఉంటోందని మీడియాలో ప్రచారం జరుగుతోంది. సోహైల్‌ది ఉమ్మడి కుటుంబం అని.. అక్కడ హన్సిక ఇమడలేకపోయిందని.. అందుకే భర్తకు దూరంగా తల్లితో కలిసి ఉంటోందని వార్తలు వస్తున్నాయి. హన్సిక, సోహైల్ విడాకులు కూడా తీసుకోబోతున్నారని రూమర్లు వినిపిస్తున్నాయి. ఐతే మీడియా వాళ్లు ఈ విషయమై హన్సికను వివరణ కోరే ప్రయత్నం చేయగా.. ఆమె అందుబాటులోకి రాలేదు. కానీ సోహైల్ మాత్రం ఈ ప్రచారాన్ని ఖండిరచాడు. తమ మధ్య అంతా బాగుందని తెలిపాడు. కానీ హన్సిక ఈ విషయాన్ని ధ్రువీకరించకపోవడంతో విడాకుల వార్తలు నిజమే అనుకుంటున్నారు జనం. హన్సిక పెళ్లి విషయంలో ఒక ట్విస్ట్ ఉంది. ఆమె పెళ్లాడిరది తన ఫ్రెండ్ భర్తను కావడం గమనార్హం. సోహైల్ మొదటి భార్య.. హన్సికకు క్లోజ్ ఫ్రెండ్. సోహైల్ ఏమో హన్సిక సోదరుడికి స్నేహితుడు. మరి తన తొలి వివాహంలో ఏం సమస్యలు వచ్చాయో ఏమో.. భార్య నుంచి విడిపోయి హన్సికతో ప్రేమలో పడ్డాడు. ఇద్దరూ అంగరంగ వైభవంగా పెళ్లి చేసుకున్నారు. కానీ మూడేళ్లు తిరక్కుండానే వీళ్లిద్దరూ విడాకులు తీసుకుంటున్నట్లు ప్రచారం మొదలైంది. మరి ఇందులో ఎంత వరకు నిజముందో తెలియాలి.

# ల్యాగ్ ఉండాల్సిందే అంటున్న దృశ్యం దర్శకుడు



ఈ తరం ప్రేక్షకులకు ఓపిక చాలా తక్కువ. సినిమా రయ్యిన దూసుకెళ్లిపోవాలి. ఆరంభం నుంచే కథనం పరుగులు పెట్టాలి. ఏమాత్రం నెమ్మదించినా.. 'ల్యాగ్' అనేస్తారు. సినిమా నిడివి ఎక్కువ ఉన్నా.. 'ల్యాగ్' అనే కంప్లైంట్ వచ్చేస్తుంది. సోషల్ మీడియాలో బాగా పాపులర్ అయిపోయిన ఈ పదం విషయంలో మలయాళ స్టార్ డైరెక్టర్ జీతు జోసెఫ్ తనదైన శైలిలో సమాధానం ఇచ్చాడు. సినిమాకు 'ల్యాగ్' అనేది చాలా అవసరమని ఆయన వ్యాఖ్యానించడం విశేషం. మలయాళంలో 'దృశ్యం', 'దృశ్యం-2', 'నేరు'.. ఇలా అనేక బ్లాక్ బస్టర్ సినిమాలు అందించిన దర్శకుడు జీతు. ప్రస్తుతం ఆయన మోహన్ లాల్‌తో 'దృశ్యం-3' చేస్తున్నారు. తన సినిమాలు అని కాకుండా మొత్తంగా మలయాళ సినిమల్లో ల్యాగ్ గురించి కంప్లైంట్ చేసే వాళ్లకు ఆయన ఒక ఇంటర్వ్యూలో సమాధానం ఇచ్చాడు. ఏ కథా ఆరంభం నుంచే పరుగులు పెట్టదని.. ముందు కథకు ఒక పునాది పడడం.. క్యారెక్టర్లు ఎస్టాబ్లిష్ కావడం ఎంతో అవసరమైన విషయాలు అని జీతు అభిప్రాయపడ్డాడు. ప్రేక్షకులను ఒక మూడ్‌లోకి తీసుకెళ్లాలంటే కొంత సమయం పడుతుందని.. అలాంటపుడు ల్యాగ్ అనే ఫీలింగ్ తప్పకుండా వస్తుందని.. సినిమాకు ఈ 'ల్యాగ్' చాలా అవసరమని జీతు అన్నాడు. తన కొత్త సినిమా 'దృశ్యం-3'లో కూడా ఈ ల్యాగ్ ఉంటుందని.. దీనికి ప్రిపేరై ఉండాలని జీతు చెప్పడం విశేషం. దృశ్యం, దృశ్యం-2 సినిమాల్లో కూడా ప్రథమార్థంలో ఒక దశ వరకు కథ నెమ్మదిగా సాగుతున్నట్లు అనిపిస్తుంది. కానీ తర్వాత కథలోని మలుపులు బయటికి వచ్చాక కథనం పరుగులు పెడుతుంది. ముందు మామూలుగా తోచిన సన్నివేశాలు కూడా తర్వాత భలేగా అనిపిస్తాయి. అదంతా జీతు స్క్రీన్ ప్లేలోని మ్యాజిక్. ఈ నేపథ్యంలోనే 'ల్యాగ్' అనే మాట ఓవర్ రేటెడ్ అంటూ తనదైన శైలిలో విశ్లేషించాడు జీతు.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in